## విలేఖరులు కావలెను

పత్రికా రంగం లో సరికొత్త సంచలనం..
మా జన సముద్రం..
ప్రతి అక్షరం జనం కోసం మా నినాదం..
అనుక్షణం ప్రజా ప్రయోజనమే మరియు సంక్షేమమే లక్ష్యంగా ముందుకు సాగనున్న మా పత్రిక లో పనిచేయుటకు ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ జిల్లాలు,మండలాల వారీగా విలేఖరులు కావలెను..సామాజిక స్పృహ,వార్తల సేకరణ పట్ల మక్కువ.. నిజాయితీ ఇవే మా విలేఖరులకు ఉండవలసిన ముఖ్య అర్హతలు..!
సంప్రదించండి.. 9494184136



RNI NO:APTEL16151

నిరంతర వార్తా ప్రవాహం

# జనసముద్రం న్యూస్

ప్రతి అక్షరం జనం కోసం

Save Farmers

JANASAMUDRAM.COM

సంపుటి:05 | సంచిక:39 | ఆదివారం అక్టోబర్ 25, 2026 | ఎడిటర్: వేణు గోపాల్ రెడ్డి | పేజీలు:08 | వెల.రూ. 2.00


# పోలీసుల నోటీసులు..

## సంతకం చేయను?: నేహా బోరా



దిల్లీ: శాంతియుతంగా నడుచుకుంటానని రూ.10 వేల పూచీకత్తు సమర్పిస్తూ.. ఒప్పందంపై సంతకాలు చేసేందుకు భారత విద్యార్థి సంఘం జాతీయ అధ్యక్షురాలు నేహా బోరా నిరాకరించారు. ఎవరి శాంతిని కాపాడాలని అడుగుతున్నారని పోలీసులను ప్రశ్నించారు. పోలీసుల నోటీసులను సవాల్ చేస్తూ ఆమె దాఖలు చేసిన పిటిషన్‌ను దిల్లీ హైకోర్టు కొట్టివేసిన నేపథ్యంలో.. ఆమె ఇవాళ సీనియర్ ఎగ్జిక్యూటివ్ మెజిస్ట్రేట్ (ఎస్ఈఎం) ఎదుట హాజరయ్యారు. శాంతికి భంగం కలిగే అవకాశం ఉందంటూ పోలీసులు చేసిన ఆరోపణలపై సమాధానం ఇవ్వాలని మెజిస్ట్రేట్ ఆమెను కోరారు. అంతేకాకుండా ఆమె కౌన్సిలింగ్‌కు సంబంధించిన పత్రాలను సమర్పించాలని పోలీసులకు సూచించారు. తదుపరి విచారణను అక్టోబర్ 29కి వాయిదా వేశారు. అంతకుముందు నేహా బోరా మీడియాతో మాట్లాడారు. శాంతియుతంగా నిరసనలు చేపట్టడం ప్రజాస్వామ్య హక్కు అని అన్నారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళనలు చేస్తే.. శాంతిభద్రతలకు ముప్పుగా ఎలా పరిగణిస్తారని ప్రశ్నించారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించపోతే.. మనం ఎవరి శాంతిని కోరుకుంటున్నట్లు అని ఆమె నిలదీశారు. అధికారంలో ఉన్నవారిని ప్రశ్నించడం, అసమ్మతి తెలపడంలో తప్పేముందన్నారు. కేంద్ర ఎన్నికల కమిషనర్ జ్ఞానేశ్ కుమార్‌కు వ్యతిరేకంగా ఆందోళన చేస్తే.. అది శాంతికి ముప్పు అని ముద్రవేసేలా వ్యవహరించవద్దని పోలీసులకు ఆమె హితవు పలికారు.

# ఏపీ బ్రాండ్‌పై

## ఆందోళన కలిగించేలా జగన్ చర్యలు




- రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య ఒకప్పుడు బాహ్య శక్తుల నుంచి వచ్చేదని సీఎం చంద్రబాబు అన్నారు.
- ఇప్పుడు ఆ సమస్య ఓ రాజకీయ పార్టీ నుంచి వస్తోందని విమర్శించారు.
- నేతలు నేరాలు చేస్తూ.. శాంతి భద్రతల సమస్యలు సృష్టించిన రాష్ట్రాలు అభివృద్ధికి నోచుకోలేదని పేర్కొన్నారు.

2లో..

## కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలు

# మ్యాచ్ ఫిక్సింగ్

### ఎంపీ రఘునందన్ రావు

కాంగ్రెస్, బీఆర్ఎస్ పార్టీలు ఒకదానిపై ఒకటి విమర్శలు చేసుకోవడం ఆపేసి గ్రామాల్లో సోలార్ పానెళ్లను ఏర్పాటు చేస్తే.. కనీసం వచ్చే సంవత్సరం అయినా కరెంట్ కోతలు ఉండవని.. ఇలాగే నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే సెక్రటేరియట్‌లో సీఎం లిఫ్ట్, ఇంట్లో ఏసీ కూడా పనిచేయని పరిస్థితి వస్తోందని ఎంపీ రఘునందన రావు హెచ్చరించారు. కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలు మ్యాచ్ ఫిక్సింగ్ చేసుకుని..



2లో..

# ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలి

### డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క

సూపర్ ఎల్‌నినో ప్రభావంపై డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ఆందోళన వ్యక్తం చేశారు. జిల్లాలోని చింతకాని మండలం కొదుమూరులో ఏర్పాటు చేసిన ప్రెస్‌మీట్‌లో డిప్యూటీ సీఎం మాట్లాడారు. వాతావరణ మార్పుల కారణంగా ప్రపంచవ్యాప్తంగా అనేక దేశాలు ఇబ్బందులు ఎదుర్కొనే పరిస్థితి ఉందని తెలిపారు. వర్షాలు తగ్గి, నీటి వనరులు ఎండిపోతే తాగునీటికి కూడా ఇబ్బందులు తలెత్తే ప్రమాదం ఉందని హెచ్చరించారు. అందువల్ల గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు.

చెరువుల్లో అందుబాటులో ఉన్న నీటిని కాపాడుకోవాలని.. వాటిని ప్రధానంగా తాగునీటి అవసరాలకే వినియోగించాలని కోరారు. పశువులు, ఇతర జీవరాశులకు నీటి కొరత రాకుండా చూడాలని, ఆహార పదార్థాల కొరత ఏర్పడకుండా ప్రభుత్వం ముందస్తు చర్యలు తీసుకుంటోందని భట్టి విక్రమార్క వెల్లడించారు. కరోనా సమయంలో సమష్టిగా స్పందించినట్టే.. ఈ పరిస్థితిని ఎదుర్కోవడానికి కూడా ప్రజలు ప్రభుత్వానికి సహకరించాలని పిలుపునిచ్చారు.



## ఎల్‌నినో ప్రభావంతో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక కార్యాచరణ

- ఉపాధి హామీ పనులు, జల సంరక్షణకు ప్రాధాన్యం: మంత్రి సీతక్క
- 370 పనులకు ప్రాధాన్యం.. నవంబర్ 1 నుంచి పనుల ప్రారంభం



2లో..

## మాజీ మంత్రి బొత్స సోదరుడి కుమారుడి నామినేషన్ తిరస్కరణ

విజయనగరం: మాజీ మంత్రి బొత్స సత్యనారాయణ సోదరుడి కుమారుడు చైతన్య(దీశోయి జష్త్రుఘ్త్ఝుఅఝు) నామినేషన్ తిరస్కరణకు గురైంది. విజయనగరం జిల్లా పూసపాటిరేగ మండలం జడ్పీటీసీ స్థానానికి వైకాపా తరఫున బొత్స చైతన్య నామినేషన్ దాఖలు చేశారు. చైతన్యకు విజయనగరంలో ఓటు ఉందని ప్రాదేశిక ఎన్నికల రిటర్నింగ్ అధికారికి జనసేన నేతలు ఫిర్యాదు చేశారు. దీనిపై స్పందించిన రిటర్నింగ్ అధికారి నామినేషన్ తిరస్కరిస్తున్నట్టు ప్రకటించారు. రిటర్నింగ్ అధికారి నిర్ణయంపై వైకాపా జిల్లా అధ్యక్షుడు బెల్లాన చంద్రశేఖర్, న్యాయవాదులు.. జిల్లా కలెక్టర్‌కు అప్పీల్ చేశారు.



## జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కల సాకారం చేస్తాం

- న్యాయపరమైన చిక్కులు లేకుండా నివాసయోగ్యమైన ప్రాంతంలో స్థలాలు ఇచ్చేందుకు కార్యాచరణ
- జర్నలిస్టుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది
- రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



2లో..

## అక్టోబర్ 26న తిరుమలలో పౌర్ణమి గరుడ సేవ

తిరుమల: తిరుమలలో అక్టోబర్ 26న పౌర్ణమి గరుడసేవ జరగనుంది. ఈ మేరకు తితిదే అధికారిక ప్రకటన విడుదల చేసింది. రాత్రి 7 నుంచి 9 గంటల వరకు ఈ గరుడ సేవ జరగనుంది. సర్వాలంకార భూషితుడైన శ్రీ మలయప్పస్వామివారు సువర్ణకాంతులీనుతున్న గరుడునిపై తిరుమాడ వీధులలో విహరిస్తూ భక్తులకు దర్శనం ఇవ్వనున్నారు.



# సంపాదకీయం

## వివేచన మేల్కొంది.. నిరసన రగుల్కొంది

స్వేచ్ఛ కోల్పోయినా, తగ్గిపోయినా మనిషి మనుగడ వర్ధిల్లుతుందా? అసాధ్యం. ఆహార ఇంధనాలు కొరవడినప్పుడు మనిషి జీవితంలో సుఖ సంతోషాలు కొరవడుతాయి. ఇటువంటి దుర్భర పరిస్థితులలో ఏం చేస్తారు? నిరసన తెలుపుతారు. తిరుగుబాటు చేస్తారు. ఇప్పుడు పలుదేశాలలో ప్రజలు ముఖ్యంగా యువజనులు పెద్దఎత్తున అదే చేస్తున్నారు. ఫ్రాన్స్, అల్బేనియా, బెల్జియం, బ్రెజిల్, చిలీ, ఇటలీ, మొరాకో, పోర్చుగల్.. అన్నట్టు మన భారత్‌లోనూ యువత ఉగ్రతాండవం చేస్తోంది. ఈ పరిస్థితులకు ప్రభుత్వాలదే బాధ్యత అని నిందిస్తున్నారు. సంక్షోభాన్ని ఉపశమింపజేసేందుకు గానీ, అపసవ్య పరిస్థితులను సరిదిద్దేందుకు గానీ ప్రభుత్వాలు చేయవలసినది చేయడం లేదని దేశ దేశాల జనులు భావిస్తున్నారు. కొన్ని యూరోపియన్ దేశాలలో అయితే నిరసనలు హింసాత్మకంగా పరిణమించాయి.

ఆహార ధరలు తమ ఆదాయంలో ఎక్కువ భాగాన్ని హరించివేస్తున్నాయని, ఇంధన వ్యయాలు భరించలేని విధంగా ఉన్నాయని అమెరికాలో ప్రజాకోటి అసంతృప్తి వ్యక్తం చేస్తోంది. అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ విధానాలే ఇందుకు కారణమని అమెరికన్లు నిందిస్తున్నారు. ఫ్రాన్స్‌లో విద్యార్థులు వీధుల్లో చెలరేగిపోతున్నారు. పాఠశాలల్లో సదుపాయాలు లోపించడం, ఉపాధ్యాయుల కొరతతో విద్యా ప్రమాణాలు పడిపోతున్నాయన్న ఆందోళనతోనే ఫ్రెంచ్ విద్యార్థి లోకం అట్టుడికిపోతోంది. ఈ పరిస్థితికి కారకుడు అధ్యక్షుడు మేక్రాన్ అన్నదే ప్రతి ఫ్రెంచ్ పౌరుడి మాట. వెలకట్టలేని బంగారు మాగాణాలను అమెరికా పెట్టుబడిదారులకు కట్టబెడుతున్నారు అన్నది అల్బేనియాలో ప్రజాఫిర్యాదు. ప్రధానమంత్రి ఎడి రామ ఇందుకు బాధ్యుడని అల్బేనియన్ల ఆరోపణ. 'ఆహారాన్ని సమకూర్చుకోగలిగినప్పుడే, నాణ్యమైన విద్యను పొందగలిగినప్పుడే, నా పరిసరాల పచ్చదనాన్ని కాపాడుకోగలిగినప్పుడే నేను స్వేచ్ఛాయుత జీవిని' అన్న ప్రజల వివేకశీల వివేచనలో భాగమే ప్రస్తుతం దేశదేశాలను కుదిపేస్తున్న నిరసన పోరాటాలు. గాంధీజీ ఉప్పు సత్యాగ్రహం గుర్తుందా? ఉప్పుపై పన్నుకు వ్యతిరేకంగా ఆయన నిర్వహించిన నిరసన లాంటివే ప్రస్తుత నిరసనోద్యమాలు. నిజమే, ఉప్పుపై పన్ను ఒక వ్యక్తి స్వేచ్ఛను తగ్గించదు. అయితే వలస పాలకులు విధించిన ఉప్పు పన్ను మహాత్మాగాంధీ స్వేచ్ఛా దార్శనికతకు అసంగతమైనది. ఆ పన్ను విధించడంలో వలస పాలకుల ఆలోచనను ఆయన అసహ్యించుకున్నారు, ప్రజలను చైతన్యపరిచారు.

సార్వభౌమిక ప్రజాస్వామ్య దేశంలో ఓటు ప్రతి పౌరుడి అమూల్యమైన హక్కు. అది ప్రజాస్వామిక నైతికత. మనది ప్రజాస్వామ్య దేశం. మరి ఓటర్ జాబితాల నుంచి 13,30,00,000 (26 రాష్ట్రాలలోని మొత్తం వయోజనులలో 14శాతం) పేర్లను తొలగిస్తే నిరసన ప్రజ్వరిల్లదని భారతీయ జనతా పార్టీ ప్రభుత్వం ఎలా విశ్వసించింది? ఈ సర్కారు అంత మందబుద్ధిగలదని నేను నమ్మలేకపోతున్నాను. ఒక 'ప్రక్రియ'ను అనుసరించి ఓటర్ జాబితాల నుంచి ఆ పేర్లను తొలగించినట్టు భారత ఎన్నికల సంఘం (ఈసీఐ) వెల్లడించింది. ఆ 'ఒక ప్రక్రియ' న్యాయవిహిత ప్రక్రియ కాదు. చట్టబద్ధంకాని చర్యకు పాల్పడినట్లు ఈసీఐ అంగీకరించింది. తొలగించిన ఓటర్ల పేర్లను జాబితాలలో తిరిగి చేర్చేందుకు ఎన్నికల సంఘం ఇప్పుడు 'ప్రత్యేక శిబిరాల'ను నిర్వహిస్తోంది.

26 రాష్ట్రాలలో మూడు దశలుగా సర్ ప్రక్రియను అమలుపరిచారు. మొదటి దశలో ఒక రాష్ట్రంలోను, రెండో దశలో 9 రాష్ట్రాలలోను, మూడో దశలో 16 రాష్ట్రాలలోను అమలుపరిచారు. ఆయా రాష్ట్రాలలో వయోజన జనాభా-- మొదటి దశ ఏకైక రాష్ట్రంలో 8.21 కోట్లు, రెండో దశ 9 రాష్ట్రాలలో 51.60 కోట్లు, మూడోదశ 16 రాష్ట్రాలలో 35.50 కోట్లు. ఓటర్ జాబితాల నుంచి తొలగించిన పేర్లు-- మొదటి దశలో 0.65 కోట్లు, రెండో దశలో 6.50 కోట్లు, మూడో దశలో 6.15 కోట్లు. మొత్తం తొలగింపులు (మృతులతో సహా) 13.30 కోట్లు. మొత్తం వయోజన జనాభాలో తొలగింపుల శాతం-- మొదటి దశలో 7.92శాతం, రెండో దశలో 12.6 శాతం, మూడో దశలో 17.18శాతం. మూడు దశలలో తొలగింపుల సగటు 14 శాతం.

ఓటర్ జాబితాలను రూపొందించడం వ్యయ ప్రయాసలతో కూడిన పని. ఓటర్ జాబితాల ప్రత్యేక సమగ్ర సవరణ (సర్) ప్రక్రియ అమలుకు ఎన్ని వందల కోట్ల రూపాయలు ఖర్చు పెట్టారు? ఓటర్ల నమోదును మళ్లీ చేపట్టేందుకు చేస్తున్న వ్యయమెంత? ఆ వ్యయభారాన్ని ఎవరిపై మోపుతారు? పన్నుల రూపేణా ప్రజలపైనే కదా. అనేక సహేతుక కారణాలతో సర్ ప్రక్రియకు వ్యతిరేకంగా దేశ సర్వోన్నత న్యాయస్థానంలో పిటిషన్లు దాఖలయ్యాయి. ఈసీఐకి సుప్రీంకోర్టు నోటీసు జారీ చేసింది. నోటీసు అందిన మరుసటి రోజే ఈసీఐ తన విధానాన్ని మార్చుకున్నది. రివాజు అయిన స్పెషల్ సమ్మరీ రివిజన్ (ఎస్ఎస్ఆర్)కు మళ్లింది. ఇదే నేను పైన ప్రస్తావించిన ఈసీఐ 'ఒప్పుకోలు'. పశ్చిమబెంగాల్‌లో మాత్రమే జాబితాల నుంచి పేర్ల తొలగింపునకు బాధితులయిన ఓటర్లు అప్పీల్ చేసుకునేందుకు సుప్రీంకోర్టు అనుమతించింది. ఆ మేరకు దాఖలయిన 22,00,000 అప్పీళ్లలో దాదాపు 1,26,000ను ఆరునెలల్లో పరిష్కరించారు. 91--93శాతం అప్పీళ్లను అనుమతించారు. ఆ అప్పీలుదారుల పేర్లను ఓటర్ జాబితాలలో చేర్చాలని ఆదేశించారు. అయితే ఇటీవల ముగిసిన అసెంబ్లీ ఎన్నికలలో వారు ఓటు వేయలేకపోయారు. ఇతర రాష్ట్రాలలో పేర్ల తొలగింపునకు గురైన ఓటర్లకు అప్పీల్ చేసుకునేందుకు అనుమతి లేదు. వారి పేర్లు ఓటర్ జాబితాలలో తిరిగి చేర్చేంతవరకు ఏ ఎన్నికల్లోను ఓటు వేసేందుకు అర్హులుకారు. సర్ బాధిత ఓటర్ల పునఃనమోదు అనేది ఈసీఐ దయాదాక్షిణ్యాలపై ఆధారపడి ఉంది. సర్‌పై నిరసన సాధారణ నిరసన కాదు. స్వేచ్ఛ కోసం, ఓటుహక్కు కోసం పోరాటమది.

ఇప్పుడు ప్రజలు చేస్తున్న మరో పోరాటాన్ని చూద్దాం. అది ఆహారం కోసం ప్రజ్వరిల్లుతున్న పోరు. ఆహార ధరలు మిన్నంటుతున్నాయి. సామాన్య కుటుంబాలు భరించలేని ధరలవి. 80 కోట్ల మంది ప్రజలకు ప్రభుత్వం నెలనెలా ఐదు కిలోల ఆహారధాన్యాలను ఉచితంగా పంపిణీ చేస్తోంది. అయితే అంతర్గత వలసదారులు అయిన కోట్లాది శ్రామికులకు ఆ సదుపాయం లభించడం లేదు. ఆహార ధరలు పెరిగిపోతుండగా అనియత/ దినసరి శ్రామికుల నిజవేతనాలు స్తంభించిపోయాయి లేదా తగ్గిపోతున్నాయి. దేశ శ్రామికశక్తిలో వీరు 20శాతంగా ఉన్నారన్నది వాస్తవం. ఇంతమంది కష్ట జీవుల జీవనయాతనలు ఏ స్థాయిలో ఉన్నాయో చెప్పనవసరం లేదు.

రగులుతున్న మరో పోరు చౌక ఇంధనం కోసం. పెట్రోలు, డీజిల్, విద్యుత్, గ్యాస్, కిరోసిన్, వంట చెరకు ధరలు పెరిగిపోతున్నాయి. బస్సు, రైలు, విమాన ప్రయాణాలు ప్రియమైపోతున్నాయి. టోకు ధరల సూచీ 11.39శాతంగాను, వినియోగవస్తువుల ధరల సూచీ 5.54శాతంగాను ఉన్నది. ఆహార ద్రవ్యోల్బణం 7.74 శాతం. యుద్ధాలు, ట్రంప్ సుంకాలు మొదలైన బాహ్య కారణాలు ధరల పెరుగుదలకు ఆజ్యం పోస్తున్నాయి. ఈ పరిస్థితికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి. 2009--11లో, ఆ తరువాత 2013--14లో ధరల పెరుగుదలకు యూపీఏ ప్రభుత్వానిదే పూర్తి బాధ్యత అని భారతీయ జనతా పార్టీ గొంతుచించుకున్నది.

ఈ నిరసన పోరాటాలు అణచివేతకు గురైన లేదా లేకుండా పోయిన హక్కుల కోసం కూడా కొనసాగుతాయి. పాలనా వ్యవస్థ మార్పు (రెజీమ్ చేంజ్) అనేది ఒక అవమానకరమైన అర్థాన్ని సంతరించుకున్నది. 'ప్రభుత్వం మార్పు'గా దానిని అర్థం చేసుకోవాలి. ఒక ప్రభుత్వాన్ని అధికారం నుంచి దించేసేందుకు శాంతియుతంగా నిరసనలు నిర్వహించడంలో ప్రతిపక్షాలు, పౌర సమాజ సంఘాలకు హక్కు ఉంది. ప్రభుత్వాన్ని వ్యతిరేకించడం, దాని అవినీతిని బహిర్గతం చేయడం, అధికారం నుంచి దించేయడం అనేవి ప్రతిపక్షాల విధ్యుక్త ధర్మమని లోక్‌సభలో హరివిష్ణు కామత్ 1964 డిసెంబర్ 1న, ప్రణబ్ ముఖర్జీ 2016 నవంబర్ 19న ఉద్ఘాటించారు. ఇండియా కూటమికి, కాక్రోచ్ జనతా పార్టీకి, విద్యార్థి సంఘం ఏఐఎస్ఏకు, ఇతరులకు ఇప్పుడు ఈ హక్కును ఎందుకు నిరాకరిస్తున్నారు?

# ఏపీ బ్రాండ్‌పై

## ఆందోళన కలిగించేలా జగన్ చర్యలు

మొదటిపేజీ తరువాయి

అమరావతి: రాష్ట్రంలో శాంతిభద్రతల సమస్య ఒకప్పుడు బాహ్య శక్తుల నుంచి వచ్చేదని సీఎం చంద్రబాబు అన్నారు. ఇప్పుడు ఆ సమస్య ఓ రాజకీయ పార్టీ నుంచి వస్తోందని విమర్శించారు. నేతలు నేరాలు చేస్తూ.. శాంతి భద్రతల సమస్యలు సృష్టించిన రాష్ట్రాలు అభివృద్ధికి నోచుకోలేదని పేర్కొన్నారు. ఉండవల్లిలోని పార్టీ కార్యాలయంలో చంద్రబాబు మీడియాతో మాట్లాడారు."2019-24 మధ్య విధ్వంసం పరాకాష్ఠకు చేరింది. తెలుగు జాతి మొత్తం తిరుగుబాటు చేసే పరిస్థితిని గత వైకాపా పాలకులు తెచ్చారు. నేరాలు, రౌడీయిజం చేసేవారిని ప్రజలు హర్షించరు. అభివృద్ధి, సంక్షేమం, సుపరిపాలన లక్ష్యంగా కూటమి ప్రభుత్వం ముందుకు వెళ్తోంది. కాంగ్రెస్ పార్టీ, వైఎస్ మనస్తత్వంతో పోల్చితే జగన్‌ది భిన్న మనస్తత్వం. ఆయన మనస్తత్వం రాష్ట్రానికే ప్రమాదం. స్థానిక సంస్థల ఎన్నికలను అడ్డుకునేందుకు 59 పిటిషన్లు వేశారు. బీసీ రిజర్వేషన్లు అడ్డుకునేందుకు అన్ని విధాలా ప్రయత్నించారు. ఆర్థిక నిధులు రాకుండా స్థానిక సంస్థల ఎన్నికలను అడ్డుకునేందుకు యత్నిస్తున్నారు. బీసీల రిజర్వేషన్ల కోసం సుప్రీంకోర్టు వరకూ వెళ్లి పోరాడాం. ఎక్కడ అవకాశం ఉంటే.. అక్కడ బీసీలకు సీట్లు ఇచ్చాం"

### జగన్ అరాచకాలపై చర్చ జరగాలి..

"జగన్ పార్టీ చేస్తోన్న హింస, చెబుతున్న అబద్ధాలు, అరాచకాలపై ప్రజల్లో చర్చ జరగాలి. ఫేక్ ప్రచారం చేసి కోర్టులకు వెళ్తూ.. క్రిమినల్ లిటిగెంట్లుగా మారుతున్నారు. కోర్టులకు కూడా తప్పుడు సమాచారం ఇస్తున్నారు. రాజకీయ ముసుగులో నేరాలకు పాల్పడుతున్నారు. ఆంధ్రప్రదేశ్ బ్రాండ్‌పై ఆందోళన కలిగించేలా జగన్ చర్యలు ఉన్నాయి" అని చంద్రబాబు ధ్వజమెత్తారు.

### వైకాపావి క్రిమినల్ పాలిటిక్స్..

"వైకాపా క్రిమినల్ పాలిటిక్స్ చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా వివిధ ప్రాంతాల్లో దౌర్జన్యాలకు పాల్పడింది. ఓ ఎంపీ వాహనంతో ఎన్డీయే కార్యకర్తను తొక్కించారు. పుంగనూరు, రాయచోటి, కనిగిరి, దర్శి, కడప, తంబళ్లపల్లె, తిరుపతితో పాటు పలు ప్రాంతాల్లో అరాచకం సృష్టించారు. రాష్ట్రం తగులబడినా.. తమ అజెండా నెగ్గాలన్నది వైకాపా ఆలోచన" అని చంద్రబాబు మండిపడ్డారు.

### జగన్ కంసమామ..

"మేనకోడలి పెళ్లి ఆపి జగన్ కంసమామగా తయారయ్యారు. షర్మిల కుమార్తె పెళ్లికి ఆహ్వాన పత్రికలు పంచాక పెళ్లికి అడ్డుపడ్డారు. సొంత చెల్లి పట్ల జగన్ అనుసరిస్తున్న తీరును ప్రజలు అర్థం చేసుకోవాలి" అని చంద్రబాబు అన్నారు. ఈ సందర్భంగా వైకాపా హింసాత్మక ఘటనల వీడియోలను చంద్రబాబు ప్రదర్శించారు. "అదే హింస.. అవే అబద్ధాలు.. అవే అరాచకాలు" పేరుతో బుక్‌లెట్ విడుదల చేశారు.

# జర్నలిస్టులకు ఇళ్ల స్థలాల కల సాకారం చేస్తాం

మొదటిపేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్రంలో గత కొన్ని సంవత్సరాలుగా ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్న జర్నలిస్టుల ఆకాంక్షలను తమ ప్రభుత్వం నెరవేరుస్తుందని రాష్ట్ర రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. జర్నలిస్టులకు చట్టపరమైన చిక్కులు లేని విధంగా, నివాసయోగ్యమైన ప్రాంతంలో ఇళ్ల స్థలాలు అందించేందుకు ప్రభుత్వం కార్యాచరణ రూపొందిస్తోందని శనివారం విడుదల చేసిన ఒక ప్రకటనలో వెల్లడించారు. దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి హయాంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో 2008 లో జర్నలిస్టు హౌసింగ్ సొసైటీకి భూములు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయని మంత్రి గుర్తుచేశారు. అయితే, ఈ వ్యవహారంపై సుప్రీంకోర్టులో కేసు పెండింగ్‌లో ఉండటంతో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందించే ప్రక్రియ సుదీర్ఘకాలం నిలిచిపోయిందని తెలిపారు. 2022లో న్యాయపరమైన అడ్డంకులు తొలగిన తర్వాత కూడా గతంలో ఈ సమస్యకు పూర్తిస్థాయి పరిష్కారం లభించలేదని పేర్కొన్నారు.

ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన కొద్ది నెలల్లోనే జర్నలిస్టుల ఇళ్ల స్థలాల అంశంపై చొరవ తీసుకుంది. దాదాపు రెండు దశాబ్దాలుగా ఎదురుచూస్తున్న జర్నలిస్టుల హౌసింగ్ సొసైటీకి 2024 సెప్టెంబర్ 8వ తేదీన రవీంద్ర భారతిలో కార్యక్రమాన్ని నిర్వహించి భూమిని సొసైటీకి అప్పగించడం జరిగిందన్నారు. అనంతరం సుప్రీంకోర్టు తుది ఉత్తర్వుల నేపథ్యంలో మరోసారి న్యాయపరమైన సమస్యలు ఎదురుకావడంతో ఈ అంశానికి శాశ్వత పరిష్కారం చూపాల్సిన అవసరం ఏర్పడిందన్నారు. ఈ పరిస్థితుల్లో గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు సహచర మంత్రులతో పలుమార్లు చర్చించి జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు అందించే అంశంపై సమగ్రంగా సమీక్షించినట్లు మంత్రిగారు వెల్లడించారు.

జర్నలిస్టుల సొంతింటి కలను సాకారం చేయాలన్నది మా ప్రభుత్వ సంకల్పం. గతంలో ఎదురైన న్యాయపరమైన సమస్యలు పునరావృతం కాకుండా, చట్టపరమైన చిక్కులు లేని విధంగా, కుటుంబాలతో గౌరవంగా నివసించేందుకు అనువైన ప్రాంతంలో ఇళ్ల స్థలాలు అందించేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటున్నాం. జర్నలిస్టులు ఆందోళన చెందాల్సిన అవసరం లేదు. వారి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు ప్రభుత్వం చిత్తశుద్ధితో కృషి చేస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి భరోసా ఇచ్చారు. ఇప్పటివరకు కూడా కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే జర్నలిస్టులకు ఇళ్లస్థలాలు ఇవ్వడం జరిగిందని మరోసారి కాంగ్రెస్ పాలనలోనే ఇస్తామని స్పష్టం చేశారు. ప్రజలకు, ప్రభుత్వానికి మధ్య వారధిగా ఉంటూ ప్రజాస్వామ్య వ్యవస్థలో కీలక పాత్ర పోషిస్తున్న జర్నలిస్టుల సంక్షేమానికి ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తుందని మంత్రి పేర్కొన్నారు. జర్నలిస్టుల దీర్ఘకాలిక సమస్యలను పరిష్కరించడంతోపాటు, వారికి గౌరవప్రదమైన జీవనానికి అవసరమైన వసతులు కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందని స్పష్టం చేశారు. జర్నలిస్టుల సొంతింటి కల నెరవేరేలా, అందరికీ ఆమోదయోగ్యమైన శాశ్వత పరిష్కారం దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని మంత్రి తెలిపారు.

# రోడ్డు ప్రమాద బాధితులకు అండగా పీ.ఎం రాహత్ పథకం

హైదరాబాద్, ట్రైనెట్ న్యూస్,

అక్టోబర్ 24: రోడ్డు ప్రమాద బాధితులకు సత్వర చికిత్స నిమిత్తం ఆర్థిక సహాయం అందించే పీ.ఎం రాహత్ పథకం లో రాష్ట్రంలోని అన్ని నెట్ వర్క్ హాస్పిటల్స్ ను నమోదుచేయించాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు కోరారు. ప్రధాన మంత్రి రోడ్డు ప్రమాద బాధితులకు ఆసుపత్రిలో మెరుగైన చికిత్సా పథకం (పీ.ఎం రాహత్) అమలుపై రాష్ట్రంలోని జిల్లా కలెక్టర్లు, ఎస్.పి.లు, ట్రాన్స్‌పోర్ట్ అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. రవాణా శాఖ కమీషనర్ ఇలంబర్తి, వైద్య ఆరోగ్య శాఖ ముఖ్య కార్యదర్శి క్రిస్టినా చొంగ్తు, ఆరోగ్య శ్రీ సి.ఈ.ఓ జెండగి హనుమంతు లు ఈ వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా సి.ఎస్ సంజయ్ జాజు మాట్లాడుతూ, రోడ్డు ప్రమాదం జరిగిన వెంటనే క్షతగాత్రులను తక్షణమే గోల్డ్ అవర్ లో సమీపంలోని ఆసుపత్రిలో చేర్చితే వైద్య చికిత్సలకు పీ.ఎం రాహత్ పథకం కింద లక్షన్నర రూపాయ విలువైన చికిత్సలు అందించడం జరుగుతుందని అన్నారు. అయితే, ఈ పీ.ఎం రాహత్ పథకంలో రాష్ట్రంలోని హాస్పిటల్స్ నమోదు చేయించుకోవాల్సి ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్ర ప్రభుత్వ అమలు చేస్తున్న ఆరోగ్య శ్రీ పథకంలో ఒక వెయ్యికి పైగా హాస్పిటల్స్ నమోదు కాగా, ఈ పీ.ఎం రాహత్ స్కీమ్ లో కేవలం 469 ఆసుపత్రులు మాత్రమే ఎన్రోల్ అయ్యాయని తెలిపారు. మిగిలిన ఆసుపత్రులన్నింటినీ ఈ పీ.ఎం రాహత్ పథకంలో నమోదు అయ్యేవిధంగా తగు చర్య తీసుకోవాలని జిల్లా కలెక్టర్లను సి.ఎస్ ఆదేశించారు. ఈ పథకం క్రింద ప్రతీ సంవత్సరం కనీసం ఒక వంద కోట్లరూపాయలు చికిత్సలకు అందించే అవకాశం ఉందని వివరించారు. తద్వారా ఆరోగ్య శ్రీ పథకానికి కూడా భారం తగ్గుతుందని అన్నారు.

# పోలీసుల నోటీసులు.. సంతకం చేయను?: నేహా బోరా

మొదటిపేజీ తరువాయి

బంధువుల ఇంట్లో బంగారం కొట్టేసి... వారినే పూజకు పిలిచి..

సీఈసీ జ్ఞానేశ్ కుమార్ రాజీనామాను డిమాండు చేస్తూ అక్టోబరు 16న ఏఐఎస్ఏ ఆధ్వర్యంలో నిరసనలు చేపట్టిన సంగతి తెలిసిందే. మండి హౌస్ వద్ద భారీ సంఖ్యలో ఏఐఎస్ఏ కార్యకర్తలు ఆందోళనకు దిగారు. వారిని నిలువరించే ప్రయత్నంలో తీవ్ర ఉద్రిక్త పరిస్థితులు తలెత్తాయి. పోలీసులు, ఏఐఎస్ఏ కార్యకర్తల మధ్య ఘర్షణలు చెలరేగాయి. ఈ నేపథ్యంలోనే అక్టోబర్ 17న పోలీసులు నేహా బోరాకు నోటీసులు జారీ చేశారు. ఈ తరహా ఘటనలు పునరావృతం కాకుండా ఒప్పందంపై సంతకాలు చేయాలని కోరారు. బీఎన్ఎస్ఎస్‌లోని సెక్షన్ 126 ప్రకారం పోలీసులు నోటీసులిచ్చారు. దీని ప్రకారం విచారణ సమయంలో శాంతియుతంగా నడుచుకుంటానని మాట ఇస్తూ.. వ్యక్తిగత బాండ్‌పై సంతకం చేయాల్సి ఉంటుంది. కానీ, చట్టాన్ని విస్మరించి నేహా బోరా అందుకు నిరాకరించారు.

# కాంగ్రెస్ బీఆర్ఎస్ పార్టీలు మ్యాచ్ ఫిక్సింగ్

మొదటిపేజీ తరువాయి

ఒకదానిపై మరోటి విమర్శలు చేసుకుంటాయి తప్ప అభివృద్ధి చేయాలనే ఆలోచన వాటికి లేదు. కరెంటు ఇవ్వడం లేదు. సూర్యుడు ఉచితంగా కరెంటును ఇస్తున్నాడు కదా.. ప్రతి ఇంటి మీద రెండు కిలోవాట్ల సోలార్ పెట్టమని ఆ పార్టీ ఎమ్మెల్యేలకు ఎందుకు చెప్పడం లేదు. 50% ఇళ్ల మీద సోలార్ అమర్చితేనే.. పంచాయతీ నిధులు ఇస్తామని ఎందుకు చెప్పడం లేదు. ప్రతి ఇంటికి రెండు కిలోవాట్ల సామర్థ్యం గల సోలార్ అమరికపై కేంద్రప్రభుత్వం 60% సబ్సిడీ ఇస్తుంది కదా.. వాటిని రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు వినియోగించుకోవట్లేదు. మల్లన్న సాగర్ ప్రాజెక్టుకు కాలువలు కట్టలేదు. గత ముఖ్యమంత్రికి ఆ కాంట్రాక్టర్ దోస్తు. ఈ ముఖ్యమంత్రికి కూడా ఆ కాంట్రాక్టర్ దోస్తే. మరి అందరు దోస్తులయితే దుబ్బాక కాలువలు ఎవరు తవ్వుతారు' అని ఎంపీ రఘునందన్ రావు ఎద్దేవా చేశారు.

# ఎల్‌నినో ప్రభావంతో నీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక కార్యాచరణ

మొదటిపేజీ తరువాయి

ఎల్‌నినో ప్రభావంతో ఏర్పడే నీటి ఎద్దడిని సమర్థంగా ఎదుర్కొనేందుకు ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర మంత్రి సీతక్క అధికారులను ఆదేశించారు. వీబీ--గ్రామ్‌జీ పథకం, జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం (నరేగా) కింద చేపట్టాల్సిన పనులపై మంత్రి ఉన్నతస్థాయి సమీక్ష నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లో జల సంరక్షణ, ఉపాధి కల్పన, శాశ్వత ఆస్తుల నిర్మాణానికి ప్రాధాన్యం ఇవ్వాలని స్పష్టం చేశారు.

ఈ సందర్భంగా మొత్తం 370 పనులను ప్రాధాన్యత క్రమంలో గుర్తించి, ఎనిమిది నెలల కార్యాచరణ ప్రణాళికతో అమలు చేయాలని అధికారులకు సూచించారు. ప్రతి మండలానికి సంబంధించిన కార్యాచరణ ప్రణాళికలను అక్టోబర్ 30వ తేదీలోగా సిద్ధం చేయాలని, నవంబర్ 1వ తేదీ నుంచి పనులను ప్రారంభించాలని ఆదేశించారు. నీటి వనరుల సంరక్షణతో పాటు గ్రామీణ ప్రజలకు ఉపాధి కల్పించేలా పనులను రూపొందించాలని పేర్కొన్నారు. ఎల్‌నినో ప్రభావంతో నీటి లభ్యత తగ్గే పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని, రైతులకు పొడి భూముల్లో సాగు చేసే పంటలపై అవగాహన కల్పించాలని మంత్రి సూచించారు. తక్కువ నీటితో పండే పంటలు, వర్షాధార వ్యవసాయ పద్ధతులపై రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. గ్రామాల్లో చేపట్టే అభివృద్ధి పనుల ప్రణాళికల్లో సర్పంచ్‌లను భాగస్వాములను చేయాలని, స్థానిక అవసరాలకు అనుగుణంగా పనులను ఎంపిక చేయాలని అధికారులకు దిశానిర్దేశం చేశారు.

### జాబ్ కార్డుల జారీలో జాప్యంపై కఠిన చర్యలు

ఉపాధి హామీ పథకం కింద అర్హులైన వారికి జాబ్ కార్డులు జారీ చేయడంలో జాప్యం జరిగితే కఠిన చర్యలు తీసుకుంటామని మంత్రి సీతక్క హెచ్చరించారు. ముఖ్యంగా ఆదివాసీ గిరిజన కుటుంబాలకు జాబ్ కార్డుల జారీ విషయంలో ఎలాంటి నిర్లక్ష్యం వహించకూడదని స్పష్టం చేశారు. గిరిజన ప్రాంతాల్లో ఉపాధి హామీ పనుల్లో 7 శాతం పని వాటాను తప్పనిసరిగా కల్పించాలని అధికారులను ఆదేశించారు. గ్రామీణ ప్రాంతాల్లో నీటి కొరతను తగ్గించడంతో పాటు ప్రజలకు ఉపాధి అవకాశాలు కల్పించడం, దీర్ఘకాలిక ప్రయోజనాలు చేకూర్చే ఆస్తులను నిర్మించడం లక్ష్యంగా అధికారులు సమన్వయంతో పనిచేయాలని మంత్రి సూచించారు. నిర్దేశించిన గడువులో మండల ప్రణాళికలను సిద్ధం చేసి, నవంబర్ 1 నుంచి పనులు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. జాబ్ కార్డుల జారీలో నిర్లక్ష్యం, పనుల అమలులో జాప్యాన్ని సహించబోమని స్పష్టం చేశారు.ం

# కేసీఆర్ ప్రభుత్వం విఫలమైంది: మంత్రి అడ్లూరి

## ఫామ్‌హౌస్‌లో కూర్చొని విషం చిమ్ముతున్నారు: ఎ మ్మెల్యే వేముల వీరేశం

ఎల్ నినో ప్రభావం, కరవు పరిస్థితులపై బీఆర్ఎస్ చేస్తున్న విమర్శలకు కాంగ్రెస్ నేతలు ఘాటుగా స్పందించారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలోని పరిస్థితులను వివరిస్తూ మంత్రి అడ్లూరి లక్ష్మణ్, ప్రభుత్వ విప్ వేముల వీరేశం విమర్శలు గుప్పించారు. కరోనా సమయంలో బీఆర్ఎస్ ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరించిందని మంత్రి అడ్లూరి ఆరోపించగా.. ఫామ్‌హౌస్‌లో కూర్చొని ప్రభుత్వంపై విమర్శలు చేయడం కేసీఆర్‌కు అలవాటుగా మారిందని వేముల వీరేశం మండిపడ్డారు. హైదరాబాద్‌లోని సీఎల్పీ మీడియా హాల్‌లో నిర్వహించిన మీడియా సమావేశంలో ఈ ఇద్దరు కాంగ్రెస్ నేతలు ఎల్ నినోపై బీఆర్ఎస్ విమర్శలను తిప్పికొట్టారు.

కేసీఆర్ ప్రభుత్వం విఫలమైంది: మంత్రి అడ్లూరి

కరోనా మహమ్మారి సమయంలో తన సొంత చెల్లిని కోల్పోయానని మంత్రి అడ్లూరి లక్ష్మణ్ ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం బాధ్యతగా వ్యవహరించి ఉంటే తన చెల్లి ప్రాణాలతో ఉండేదని వ్యాఖ్యానించారు. అప్పటి కేసీఆర్ ప్రభుత్వ అసమర్థత కారణంగానే కరోనా మందులు బ్లాక్ మార్కెట్‌లోకి వెళ్లాయని ఆరోపించారు. ఆ సమయంలో కనీసం మాస్కులు కూడా అందించలేని పరిస్థితి నెలకొందని విమర్శించారు. మహమ్మారి సమయంలో కేసీఆర్ బాధ్యతారాహిత్యంగా వ్యవహరించారని ఆరోపించారు. కరోనా మరణాలకు అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ బాధ్యత వహిస్తారా? అని అడ్లూరి ప్రశ్నించారు. కరోనా సంక్షోభ సమయంలో కాంగ్రెస్ పార్టీ హుందాగా వ్యవహరించిందని ఆయన పేర్కొన్నారు. కరవుకు కాంగ్రెస్ కారణమైతే, కరోనా సంక్షోభానికి బీఆర్ఎస్ కారణమా? అని ప్రశ్నిస్తూ బీఆర్ఎస్ నేతల విమర్శలకు మంత్రి కౌంటర్ ఇచ్చారు. ఎల్ నినో ప్రభావం ప్రపంచవ్యాప్తంగా కనిపించే ప్రకృతి సంబంధిత పరిణామమని పేర్కొన్నారు. ఇలాంటి పరిస్థితులను రాజకీయాలతో ముడిపెట్టి విమర్శలు చేయడం సరికాదని అభిప్రాయపడ్డారు. ప్రజలు ఇబ్బందులు పడకుండా ముఖ్యమంత్రి ప్రణాళికలు రూపొందిస్తున్నారని, విపత్తుల సమయంలో ప్రభుత్వం బాధ్యతాయుతంగా వ్యవహరిస్తోందని తెలిపారు. తెలంగాణలో మరోసారి కాంగ్రెస్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని మంత్రి అడ్లూరి ధీమా వ్యక్తం చేశారు.

# ఇద్దరు చిన్నారులను అనాథలుగా చేసి.. తల్లి మహేశ్వరి విషాదాంతం!

- ఆత్మహత్య ఏ సమస్యకూ పరిష్కారం కాదు.. కష్టాలను ధైర్యంగా ఎదుర్కోవాలి

గార్ల /మహబూబాబాద్ జిల్లా జన సముద్రం అక్టోబర్ 24



మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం సీతంపేట గ్రామంలో విషాదం చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన మహేశ్వరి (21) వ్యవసాయ బావిలో మృతదేహమై కనిపించడం స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది. నాలుగేళ్ల క్రితం అదే గ్రామానికి చెందిన శేఖర్‌ను ప్రేమ వివాహం చేసుకున్న మహేశ్వరికి తొమ్మిది నెలల పాప శరణ్య, రెండేళ్ల కుమారుడు దేవాన్స్ ఉన్నారు. శుక్రవారం ఉదయం ఇంటి నుంచి బయటకు వెళ్లిన మహేశ్వరి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు వెతకగా సాయంత్రం వ్యవసాయ బావిలో ఆమె మృతదేహం కనిపించింది. ఆమె మృతికి కారణాలు ఇంకా తెలియరాలేదు. మృతురాలి తల్లి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## చిన్నారుల భవిష్యత్తును తలచుకుంటే కన్నీళ్లు ఆగవు!

కన్ను తెరిచి లోకాన్ని పూర్తిగా చూడని తొమ్మిది నెలల పాప.. అమ్మ ఒడిలో పెరగాల్సిన రెండేళ్ల చిన్నారి.. తల్లి ప్రేమకు దూరమై విలపించే పరిస్థితి హృదయాలను కలచివేస్తోంది. కుటుంబంలో ఎలాంటి సమస్యలు ఎదురైనా, మనసులో ఎన్ని బాధలు ఉన్నా క్షణికావేశంలో తీసుకునే నిర్ణయాలు జీవితాలను విషాదంలోకి నెట్టేస్తాయి. ముఖ్యంగా చిన్నపిల్లలు ఉన్న తల్లిదండ్రులు తమ నిర్ణయాల వల్ల పిల్లల భవిష్యత్తుపై పడే ప్రభావాన్ని ఒక్కసారి ఆలోచించాలి.

## ఆత్మహత్య సమస్యలకు పరిష్కారం కాదు.. ధైర్యంగా ఎదుర్కోవాలి!

భార్యాభర్తల మధ్య మనస్పర్థలు, కుటుంబ కలహాలు, ఆర్థిక ఇబ్బందులు లేదా ఇతర వ్యక్తిగత సమస్యలు ఎదురైనప్పుడు నిరాశకు లోనుకాకుండా పరిష్కార మార్గాలను అన్వేషించాలి. బాధలను మనసులోనే దాచుకోకుండా నమ్మకమైన కుటుంబ సభ్యులతో, స్నేహితులతో పంచుకోవాలి. అవసరమైతే కౌన్సెలింగ్ లేదా నిపుణుల సహాయం తీసుకోవాలి. ఎలాంటి కష్టం ఎదురైనా జీవితం విలువైనదే. ఈ రోజు ఎదురైన సమస్యకు రేపు పరిష్కారం దొరకవచ్చు. కానీ ఆత్మహత్యతో తిరిగి రాని జీవితంతో పాటు, మనపై ఆధారపడిన వారి భవిష్యత్తు కూడా ప్రభావితమవుతుంది. అందుకే క్షణికావేశానికి లోనై ప్రాణాలు తీసుకునే నిర్ణయాలకు దూరంగఇలాంటి విషాద ఘటనలు మరో కుటుంబంలో చోటుచేసుకోకుండా ప్రతి ఒక్కరూ మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ చూపాలి. బాధల్లో ఉన్నవారిని నిందించకుండా వారి మాట వినాలి, వారికి అండగా నిలవాలి. ఆత్మహత్య ఆలోచనలు కలిగిన వారు ఒంటరిగా ఉండకుండా వెంటనే నమ్మకమైన వ్యక్తిని సంప్రదించి సహాయం పొందాలి. మహేశ్వరి మృతిపై పోలీసులు పూర్తి స్థాయి విచారణ జరిపి వాస్తవాలను వెలుగులోకి తీసుకురావాలి. ఆమె ఇద్దరు చిన్నారుల సంక్షేమం, భవిష్యత్తుపై సంబంధిత అధికారులు, కుటుంబ సభ్యులు ప్రత్యేక శ్రద్ధ చూపాలి. జీవితం ఒక్కటే.. సమస్యలు శాశ్వతం కావు. కష్టాలను ఎదిరించండి.. ఆత్మహత్యలకు దూరంగా ఉండండి.. మీ కోసం ఎదురుచూసే కుటుంబానికి అండగా నిలవండి.

# విద్యార్థుల ప్రాణరక్షణకు 'యాంటీ సూసైడ్ సీలింగ్ ఫ్యాన్లు'!

- హాస్టళ్లలో స్ప్రింగ్ లోడెడ్ ఫ్యాన్ల ఏర్పాటు.. ఆత్మహత్యల నివారణకు వినూత్న ప్రయత్నం అభినందనీయం
- చిన్న చిన్న కారణాలకే నిండు ప్రాణాలు బలి.. విద్యాసంస్థలన్నీ ఈ విధానాన్ని అనుసరించాలి!
- విద్యార్థుల ప్రాణాలను కాపాడేందుకు సరికొత్త ఆలోచన.. గుజరాత్ యూనివర్సిటీ ఆదర్శప్రాయ నిర్ణయం!

జన సముద్రం మహబూబాబాద్ జిల్లా నియోజకవర్గం ప్రతినిధి మెంగు సతీష్ అక్టోబర్ 24





నేటి సమాజంలో విద్యార్థినీ విద్యార్థులు, యువతీ యువకులు చిన్న చిన్న సమస్యలకే తీవ్ర మనస్తాపానికి గురై ఆత్మహత్యలకు పాల్పడుతున్న ఘటనలు ఆందోళన కలిగిస్తున్నాయి. తల్లిదండ్రులు వాహనం కొనివ్వలేదనో, సెల్‌ఫోన్ ఇప్పించలేదనో, సినిమాలకు తీసుకెళ్లలేదనో కొందరు క్షణికావేశంలో ప్రాణాలు తీసుకుంటుండగా.. ప్రేమ వ్యవహారాలు, ప్రేమ వివాహాలకు పెద్దలు అంగీకరించకపోవడం, ప్రేమలో విఫలం కావడం వంటి కారణాలతో మరికొందరు బలవన్మరణాలకు పాల్పడుతున్నారు. ముఖ్యంగా హాస్టళ్లలో ఉరివేసుకుని విద్యార్థులు ప్రాణాలు కోల్పోతున్న ఘటనలు తల్లిదండ్రులను, విద్యాసంస్థల యాజమాన్యాలను కలవరపెడుతున్నాయి. ఈ నేపథ్యంలో విద్యార్థుల ఆత్మహత్యలను నివారించేందుకు గుజరాత్‌లోని వీర్ నర్మద్ సౌత్ గుజరాత్ యూనివర్సిటీ (వీఎన్ఎస్‌జీయూ) చేపట్టిన వినూత్న చర్య ఇప్పుడు అందరి దృష్టిని ఆకర్షిస్తోంది.

## హాస్టల్ గదుల్లో 354 యాంటీ సూసైడ్ ఫ్యాన్లు

విద్యార్థుల భద్రతకు ప్రాధాన్యమిస్తూ వీఎన్ఎస్‌జీయూ తన హాస్టల్ గదుల్లో 354 స్ప్రింగ్ లోడెడ్ యాంటీ సూసైడ్ ఫ్యాన్లను ఏర్పాటు చేసింది. ఒక్కో ఫ్యాన్ ఏర్పాటుకు సుమారు రూ. 1,500 ఖర్చు చేసినట్లు సమాచారం. సాధారణ ఫ్యాన్లకు భిన్నంగా పనిచేసే ఈ పరికరాలు ప్రమాదకర పరిస్థితుల్లో ప్రాణనష్టాన్ని నివారించేందుకు రూపొందించారు. ఫ్యాన్‌పై 10 కిలోలకుపైగా బరువు పడినప్పుడు అందులోని స్ప్రింగ్ వ్యవస్థ విడుదలై ఫ్యాన్ కిందకు వేలాడుతుంది. అదే సమయంలో విద్యుత్ సరఫరా నిలిచిపోయేలా ఈ వ్యవస్థ పనిచేస్తుంది. దీంతో ఫ్యాన్‌కు ఉరివేసుకునే ప్రయత్నం జరిగినప్పుడు ప్రమాద తీవ్రతను తగ్గించే అవకాశం ఉంటుంది.

## ఇతర విద్యాసంస్థలూ అనుసరించాలి

విద్యార్థుల ఆత్మహత్యలను అరికట్టేందుకు ఇటువంటి ముందస్తు భద్రతా చర్యలు ఎంతో అవసరం. హాస్టళ్లలో విద్యార్థుల భద్రత కోసం యాజమాన్యాలు ప్రత్యేక చర్యలు తీసుకోవడంతోపాటు, మానసిక ఒత్తిడికి గురవుతున్న విద్యార్థులను గుర్తించి వారికి కౌన్సెలింగ్ అందించాలి. పరీక్షల ఒత్తిడి, ప్రేమ వ్యవహారాలు, కుటుంబ సమస్యలు, ఆర్థిక ఇబ్బందులు వంటి అంశాలపై విద్యార్థులతో స్నేహపూర్వకంగా మాట్లాడే వాతావరణాన్ని కల్పించాలి. సమస్య ఏదైనా సరే పరిష్కారం ఉంటుందనే నమ్మకాన్ని వారిలో పెంపొందించాలి. గుజరాత్ యూనివర్సిటీ చేపట్టిన ఈ వినూత్న ప్రయత్నం అభినందనీయమని, దేశవ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలలు, విశ్వవిద్యాలయాలు, వసతి గృహాలు ఇలాంటి భద్రతా చర్యలను పరిశీలించి అమలు చేయాలని పలువురు నెటిజన్లు అభిప్రాయపడుతున్నారు. అయితే యాంటీ సూసైడ్ ఫ్యాన్లు ఒక్కటే ఆత్మహత్యలను పూర్తిగా నివారించలేవు. భౌతిక భద్రతతోపాటు మానసిక ఆరోగ్యంపై శ్రద్ధ, సకాలంలో సహాయం, కుటుంబ సభ్యులు ఉపాధ్యాయుల తోడ్పాటు కూడా అత్యంత కీలకం.

## ప్రాణం విలువైనది.. సమస్య ఏదైనా పరిష్కారం ఉంది!

క్షణికావేశంలో తీసుకునే నిర్ణయం ఒక కుటుంబానికి తీరని విషాదాన్ని మిగుల్చుతుంది. విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడం, సమస్యలను ధైర్యంగా ఎదుర్కొనేలా ప్రోత్సహించడం, అవసరమైనప్పుడు నిపుణుల సహాయం అందించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత. విద్యార్థుల ప్రాణరక్షణే లక్ష్యంగా గుజరాత్ యూనివర్సిటీ చేపట్టిన ఈ ప్రయత్నం ఇతర విద్యాసంస్థలకు స్ఫూర్తిగా నిలవాలని ఆశిద్దాం.

# పోలియో రహిత ప్రపంచమే లక్ష్యంవికాస్ కాలేజీలో ప్రపంచ పోలియో దినోత్సవం నిర్వహణ

- టీకాలతోనే పోలియో నిర్మూలన సాధ్యం -- ప్రజల్లో అవగాహన పెంచాలి

మహబూబాబాద్ జిల్లా జనసముద్రం అక్టోబర్ 24




ప్రపంచవ్యాప్తంగా పోలియో వ్యాధిని పూర్తిగా నిర్మూలించి, భావితరాలకు ఆరోగ్యకరమైన భవిష్యత్తును అందించడమే లక్ష్యంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని రోటరీ క్లబ్ ప్రతినిధులు పిలుపునిచ్చారు. ప్రపంచ పోలియో దినోత్సవాన్ని పురస్కరించుకుని అక్టోబర్ 24న రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో మహబూబాబాద్‌లోని వికాస్ కాలేజీలో అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.

ఈ సందర్భంగా రోటరీ క్లబ్ అధ్యక్షుడు దూది కట్ల సత్యం, కోశాధికారి ముల్లంగి మోహన్ రెడ్డి, జిల్లా కమిటీ బాధ్యులు బిక్కి వెంకటేశ్వర్లు ప్రసంగిస్తూ పోలియో నిర్మూలనలో టీకాల ప్రాముఖ్యతను వివరించారు. పోలియో చిన్నారుల నాడీ వ్యవస్థపై ప్రభావం చూపి శాశ్వత అంగవైకల్యానికి దారితీసే ప్రమాదకరమైన అంటువ్యాధి అని పేర్కొన్నారు. అయితే, సమర్థవంతమైన టీకాల ద్వారా ఈ వ్యాధినినివారించవచ్చని తెలిపారు.

1988 నుంచి ప్రపంచవ్యాప్తంగా పోలియో కేసులు 99 శాతానికి పైగా తగ్గడం అంతర్జాతీయ స్థాయిలో చేపట్టిన టీకా కార్యక్రమాల విజయానికి నిదర్శనమని వివరించారు. రోటరీ ఇంటర్నేషనల్, ప్రపంచ ఆరోగ్య సంస్థ (ఔను), యూనిసెఫ్, బిల్ అండ్ మెలిండా గేట్స్ ఫౌండేషన్ వంటి సంస్థలు పోలియో నిర్మూలన కోసం విశేష కృషి చేస్తున్నాయని గుర్తుచేశారు.

ప్రపంచ పోలియో దినోత్సవం సందర్భంగా వ్యాధి నిర్మూలనలో భాగస్వాములైన ఆరోగ్య కార్యకర్తలు, స్వచ్ఛంద సేవకులు, దాతల సేవలను వారు కొనియాడారు. ప్రతి చిన్నారికి పోలియో టీకాలు అందేలా తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని, టీకాలపై అపోహలను వీడి ఆరోగ్య సిబ్బంది సూచనలను పాటించాలని కోరారు. మశూచి తర్వాత మానవాళి నుంచి పూర్తిగా నిర్మూలించగల రెండో వ్యాధిగా పోలియోను నిలిపేందుకు ప్రపంచం కృషి చేస్తోందని, ఈ లక్ష్య సాధనకు ప్రజలందరి సహకారం అవసరమని రోటరీ క్లబ్ ప్రతినిధులు పేర్కొన్నారు. పోలియో రహిత సమాజ నిర్మాణానికి ప్రతి ఒక్కరూ తమ వంతు బాధ్యత నిర్వర్తించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ బాధ్యులు బోనగిరి గిరిధర్ గుప్తా వల్లాల రమేష్ సతీష్ బోయినపల్లి సతీష్ తదితరులు పాల్గొన్నారు సమావేశానికి ముందు పలువురు వికలాంగులకు లంచ్ బాక్స్ లను క్లబ్ తరఫున పంపిణీ చేశారు

# ఆటో కష్టాలు ఎన్ని ఉన్నా.. రక్తదానానికి వెనుకాడని డ్రైవర్లు

- ఏసీపీ ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో ఆటో డ్రైవర్ల రక్తదానం
- పాల్గొన్న సీఐ శ్రీని, ఎస్ఐ నరసింహారావు

ఎల్కతుర్తి, అక్టోబర్ 24: (జనసముద్రం)



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం దండేపల్లికి చెందిన స్వశక్తి ఆటో యూనియన్ డ్రైవర్లు సమాజ సేవలో భాగంగా స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. కాజీపేట ఏసీపీ ప్రశాంత్ రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో ఆటో డ్రైవర్లు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆటో యూనియన్ అధ్యక్షుడు మాచర్ల శంకర్ మాట్లాడుతూ.. ఆటో డ్రైవర్లు స్వచ్ఛందంగా రక్తదానం చేయడం ఎంతో సంతోషకరమని అన్నారు. ఆధార్ కార్డు ఆధారంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ఆటో డ్రైవర్ల జీవనోపాధిపై ప్రభావం పడుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. అయినప్పటికీ, ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటూనే సమాజంపై ఉన్న గౌరవం, మానవతా దృక్పథంతో రక్తదానం చేయడం అభినందనీయమని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ అవసరమైనప్పుడు రక్తదానం చేసేందుకు ఆటో డ్రైవర్లు సిద్ధంగా ఉంటారని తెలిపారు. రక్తదానం చేసిన ఆటో డ్రైవర్లకు ఎల్కతుర్తి సీఐ కొండ్రు శ్రీను, ఎస్సై ఇ. నరసింహారావు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఏసీపీ ప్రశాంత్ రెడ్డి, సీఐ కొండ్రు శ్రీను, ఎస్సై నరసింహారావు రక్తదాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఆటో యూనియన్ అధ్యక్షుడు మాచర్ల శంకర్, ఉపాధ్యక్షుడు కొంగ ప్రవీణ్, కార్యదర్శి అల్లోజు శివతో పాటు మాచర్ల శ్రీనివాస్, రౌతు సంపత్, కటుకూరి సురేష్, మాటూరి రవీంద్ర చారి, గడ్డం నాగేష్, కామెరా సుమన్, ఎండీ జావిద్, అల్లోజు బాలకృష్ణ, గడ్డం రేవంత్, ఎండీ ఖదీర్ తదితర ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.

# నవంబర్ 8న దీపావళి.. 9న కేదారేశ్వర వ్రతాలు

- ఈ ఏడాది కొత్త నోములు, పడిపోయిన నోములు లేవు:
- శివశ్రీ సదానిరంజన్ సిద్ధాంతి

ఎల్కతుర్తి, అక్టోబర్ 24(జనసముద్రం)



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్లభాపురం గ్రామంలోని శ్రీ పశుపతినాథ్ దేవస్థానం అర్చకులు, వీరశైవ జంగమ ధూప దీప నైవేద్య అర్చక సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శివశ్రీ సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ ఈ ఏడాది దీపావళి పండుగను నవంబర్ 8వ తేదీ ఆదివారం జరుపుకోవాలని తెలిపారు. ఆదివారం ఉదయం ఆలయంలో మంగళహారతులు, దీపావళి పూజలు, ధనలక్ష్మి పూజలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. నవంబర్ 9వ తేదీ సోమవారం సంపూర్ణ అమావాస్య తిథి ఉన్నందున కేదారేశ్వర వ్రతాలు నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ఏడాది స్వాతి కార్తె లేనందున, సోమవారం సూర్యోదయ సమయానికి అమావాస్య తిథి, స్వాతి నక్షత్రం ఉన్నప్పటికీ కొత్త నోములు ప్రారంభించడానికి వీలులేదని, గతంలో మధ్యలో ఆగిపోయిన నోములను కూడా ఈ ఏడాది కొనసాగించరాదని వివరించారు. భక్తులు ఈ విషయాన్ని గమనించి పండుగ, వ్రతాల ఆచరణలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని శివశ్రీ సదానిరంజన్ సిద్ధాంతి సూచించారు.

# జిల్లా పోలీస్ కార్యాలయం, మహబూబాబాద్ జిల్లా





- మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్
- ప్రజలకు పోలీస్ సేవలు నిరంతరం అందుబాటులో ఉండాలి
- పెండింగ్ కేసుల పరిష్కారం, దర్యాప్తు నివేదికలపై ప్రత్యేక దృష్టి సారించాలి

జన సముద్రం మహబూబాబాద్ జిల్లా అక్టోబర్ 24

మహబూబాబాద్ జిల్లా ఎస్పీ డా. శబరీష్, ఐపీఎస్ శనివారం మహబూబాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌ను ఆకస్మికంగా సందర్శించి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా పోలీస్ స్టేషన్‌లో విధులు నిర్వహిస్తున్న సిబ్బంది సంఖ్య, సిబ్బంది అందుబాటు, విధుల నిర్వహణ తీరును పరిశీలించారు. పోలీస్ స్టేషన్‌కు వచ్చే ఫిర్యాదుదారులు, ప్రజలకు ఎల్లప్పుడూ పోలీస్ సేవలు అందుబాటులో ఉండాలని, వారి సమస్యలపై తక్షణమే స్పందిస్తూ బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సిబ్బందికి సూచించారు.

## పోలీస్ స్టేషన్ రికార్డులు, సాంకేతిక వ్యవస్థల పరిశీలన

స్టేషన్‌లోని ఈ-కాప్స్ (వ-జ్బూూ) విభాగం, రైటర్స్ రూమ్‌ను ఎస్పీ పరిశీలించారు. క్రైమ్ అండ్ క్రిమినల్ ట్రాకింగ్ నెట్‌వర్క్ అండ్ సిస్టమ్స్ (జజుచీూ) పనితీరు, కేసులకు సంబంధించిన సమాచార నమోదు, రికార్డుల నిర్వహణపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.

## పెండింగ్ కేసుల పరిష్కారానికి ప్రాధాన్యత

ఈ-సాక్ష్య (వ-ూఖనెంప్త్రుఖు) వివరాల నవీకరణ, పెండింగ్ కేసులు, ఈ-సమ్మన్లు (వ-ూబఎఎశీఅం), ఎఫ్ఐఆర్‌లు, దర్యాప్తు నివేదికల తయారీ, సంబంధిత రికార్డుల నవీకరణ తదితర అంశాలపై ఈ-కాప్స్ రైటర్‌తో పాటు రూరల్ ఎస్ఐ పిల్లల రాజుతో ఎస్పీ చర్చించారు. కేసుల వివరాలను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో నవీకరించాలని, పెండింగ్‌లో ఉన్న పనులను నిర్దేశిత సమయంలో పూర్తి చేయాలని, దర్యాప్తు ప్రక్రియలో నాణ్యతతో పాటు పారదర్శకత పాటించాలని ఆదేశించారు.

ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించడంతో పాటు, సాంకేతిక వ్యవస్థలను సమర్థవంతంగా వినియోగిస్తూ కేసుల దర్యాప్తు, రికార్డుల నిర్వహణలో నిర్లక్ష్యం లేకుండా విధులు నిర్వహించాలని జిల్లా ఎస్పీ సిబ్బందికి సూచించారు.

# వెల్దుర్తి మండల జడ్పీటీసీ గా ఏకగ్రీవంగా ఎన్నికైన అంకమరావు

ఎమ్మెల్యే జూలకంటి కి ధన్యవాదాలు తెలియజేసిన అంకమరావు

జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, వెల్దుర్తి మండలం, అక్టోబర్ 24;



మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండల జడ్పీటీసీ గా పట్లవీడు గ్రామ టీడీపీ సీనియర్ నాయకులు బత్తుల అంకమరావు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా అంకమరావు తన నియామకానికి సహకరించిన మాచర్ల ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలం

**•దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

జన సముద్రం న్యూస్ అక్టోబర్ 24.దేవరకొండ. జిల్లా. నల్గొండ. ప్రతినిధి. ఎండీ. తన్వీర్



కాంగ్రెస్ ప్రభుత్వం హామీల అమలులో పూర్తిగా విఫలం అని దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.శనివారం పీఏపల్లి మండలంలోని అంగడిపేటలోని పార్టీ కార్యాలయంలో నేనావత్ తండా, పోతిరెడ్డిపల్లి గ్రామాలకు చెందిన యువకులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ సమక్షంలో బీఆర్ఎస్ పార్టీలో చేరగా, ఆయన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా రమావత్ రవీంద్ర కుమార్ మాట్లాడుతూ.కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి మూడేళ్లు పూర్తవుతున్నప్పటికీ ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడంలో విఫలమైందని విమర్శించారు. రైతులు, నిరుద్యోగులు, విద్యార్థులు, మహిళలు సహా అన్ని వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు.బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ అందించామని రవీంద్ర కుమార్ గుర్తుచేశారు. ప్రస్తుతం అనేక ప్రాంతాల్లో గంటల తరబడి విద్యుత్ కోతలు, ట్రిప్పులు, తక్కువ వోల్టేజీ సమస్యలతో రైతులు ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. విద్యుత్ సరఫరా సక్రమంగా లేకపోవడంతో రైతులు మోటార్లను పంచుకుని సాగునీరు అందించుకోవాల్సిన పరిస్థితి ఏర్పడిందని పేర్కొన్నారు.కేసీఆర్ ప్రభుత్వం కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లోనూ రైతుబంధు పథకాన్ని కొనసాగించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతుబంధు విషయంలో ఇచ్చిన హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయడం లేదని విమర్శించారు. రైతుబీమా విషయంలోనూ రైతులకు భరోసా తగ్గిందని అన్నారు. గతంలో రైతులకు అవసరమైన ఎరువులు అందుబాటులో ఉండేవని, ప్రస్తుతం యూరియా కోసం రైతులు గంటల తరబడి క్యూలైన్లలో నిలబడాల్సి వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు. డీఏపీ ధరల భారం కూడా రైతులను ఇబ్బందులకు గురిచేస్తోందని తెలిపారు.కరెంటు, సాగునీటి సమస్యలకు ఎల్‌నినో వంటి కారణాలను చూపుతూ ప్రభుత్వం తన బాధ్యత నుంచి తప్పించుకోవడం సరికాదని రవీంద్ర కుమార్ అన్నారు. కృష్ణా నదిలో నీరు అందుబాటులో ఉన్నప్పటికీ కల్వకుర్తి ఎత్తిపోతల పథకంలోని మోటార్లను పూర్తిస్థాయిలో నడపడం లేదని ఆరోపించారు. ఏఎంఆర్, ఎస్ఎల్‌బీసీ ప్రాజెక్టుల విషయంలో ప్రభుత్వం చొరవ చూపాలని డిమాండ్ చేశారు.ఆంధ్రప్రదేశ్‌లోని పలు ప్రాజెక్టులకు నీరు అందుతున్న సమయంలో తెలంగాణలోని సాగునీటి ప్రాజెక్టుల విషయంలో నిర్లక్ష్యం ఎందుకని ప్రశ్నించారు. నల్గొండ జిల్లాలోని యాదాద్రి పవర్ ప్లాంట్‌తో పాటు ఇతర విద్యుత్ కేంద్రాల్లో విద్యుత్ ఉత్పత్తి పరిస్థితిపై ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని కోరారు.విద్యార్థులు, నిరుద్యోగులకు ఇచ్చిన హామీలు ఏమయ్యాయి బీసీ, ఎస్సీ, ఎస్టీ విద్యార్థులకు ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు సకాలంలో విడుదల కాకపోవడంతో వారి చదువులకు ఇబ్బందులు ఎదురవుతున్నాయని రవీంద్ర కుమార్ అన్నారు. రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని హామీ ఇచ్చి నిరుద్యోగులను నిరాశకు గురిచేశారని విమర్శించారు. విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేయడంతో పాటు, నిరుద్యోగులకు ఇచ్చిన ఉద్యోగ హామీని అమలు చేయాలని డిమాండ్ చేశారు.కేసీఆర్ ప్రభుత్వ హయాంలో కంటి వెలుగు, కేసీఆర్ కిట్, బతుకమ్మ చీరలు, దళిత బంధు, గొర్రెల పంపిణీ వంటి పథకాలను అమలు చేశామని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం పలు సంక్షేమ పథకాల అమలులో జాప్యం జరుగుతోందని, కళ్యాణలక్ష్మి చెక్కులు కూడా లబ్ధిదారులకు సకాలంలో అందడం లేదని విమర్శించారు.ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలి.తెలంగాణలో వ్యవసాయం అభివృద్ధి చెందడానికి గతంలో కేసీఆర్ ప్రభుత్వం నిర్మించిన చెరువులు, చెక్‌డ్యామ్‌లు, సాగునీటి మౌలిక సదుపాయాలు కీలకంగా నిలిచాయని రవీంద్ర కుమార్ అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రకటించిన ఆరు గ్యారెంటీలను పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు.ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ ఎమ్మెల్యేలు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కోరాలని అన్నారు. గతంలో కేసీఆర్ ప్రభుత్వం అమలు చేసిన రైతుబంధు, పెన్షన్లు, 24 గంటల ఉచిత విద్యుత్ వంటి పథకాల కంటే మెరుగైన సంక్షేమ పథకాలను అమలు చేసి చూపించాలని, హామీలను అమలు చేయలేని పక్షంలో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు.రేవంత్ రెడ్డి పాత రోజులు తిరిగి తెస్తామని చెప్పారని, ప్రస్తుతం ఎరువుల కోసం రైతులు క్యూలైన్లలో నిలబడటం, విద్యుత్ కోసం ఎదురుచూడటం వంటి పరిస్థితులు కనిపిస్తున్నాయని విమర్శించారు.ప్రజా సమస్యల పరిష్కారం కోసం బీఆర్ఎస్ పార్టీ నిరంతరం ప్రజల పక్షాన నిలబడి పోరాటం చేస్తుందని రమావత్ రవీంద్ర కుమార్ స్పష్టం చేశారు. ఆరు గ్యారెంటీల అమలుతో పాటు ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీల సాధన కోసం పార్టీ పోరాటం కొనసాగిస్తుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు వెల్లుగురి వల్లపు రెడ్డి,రెటీనేని ముత్యపు రావు, కటికనేని మాధవ రావు,సర్పంచులు కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, రైనబోయిన శ్రీను, ఆడెపు నగేష్, దూదిపాల రాజేందర్ రెడ్డి, రమావత్ కిషన్, హన్మ నాయక్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు అర్వపల్లి నర్సింహ, తోటకూరి పరమేష్,బొడ్డుపల్లి మహేందర్,మద సుధాకర్ గౌడ్, తాళ్ల విష్ణు,వంగల కృష్ణా రెడ్డి,గోలి గిరి,ఎర్ర యాదగిరి,దేపావత్ నరేందర్,రమావత్ శ్రీను,నిమ్మ విష్ణువర్ధన్ రెడ్డి,లోకేష్,రమావత్ దామోదర్, గిరి,వెంకటేష్,అనిల్,శివ,తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలి,

**•రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు,**

జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24, 2026:





గోదావరి పుష్కరాలు– 2027 లో భాగంగా పుష్కర స్నానాలకు వచ్చే భక్తులకు మెరుగైన సౌకర్యాలు కల్పించాలని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ హనుమంతరావు అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని విశ్వనాథ ఆలయాన్ని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, రాజస్వ మండల అధికారి శ్రీనివాస్ రావు, మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ ధర్ని మధుకర్, మండల తహసిల్దార్ రఫతుల్లా, మార్కెట్ కమిటీ చైర్మన్ బానేష్, జిల్లా దేవాదాయ అధికారి రవి లతో కలిసి సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆలయ అభివృద్ధి పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ హనుమంతరావు, మాట్లాడుతూ గోదావరి పుష్కరాలలో భక్తులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రభుత్వం దాదాపు 2 వేల కోట్ల రూపాయలకు పైగా నిధులు మంజూరు చేసిందని, పుష్కర ఘాట్ల నిర్మాణం, ప్రధాన దేవాలయాల అభివృద్ధి, పునర్నిర్మాణ పనులను వేగవంతంగా పూర్తి చేసేందుకు చర్యలు చేపట్టాలని తెలిపారు. రాష్ట్రంలోని ప్రధాన దేవాలయాల అభివృద్ధి కోసం ప్రభుత్వం పెద్ద ఎత్తున నిధులు కేటాయించిందని తెలిపారు. బాసర ఆలయానికి 354 కోట్ల రూపాయలు కేటాయించగా, అందులో 324 కోట్ల రూపాయలు ప్రభుత్వ నిధులు కాగా, మిగిలిన సుమారు 30 కోట్ల రూపాయలు విరాళాల రూపంలో సమకూరనున్నాయని తెలిపారు. కాళేశ్వరం ఆలయానికి 198 కోట్ల రూపాయలు, దక్షిణ అయోధ్యగా పేరుగాంచిన భద్రాచలం ఆలయానికి 276 కోట్ల రూపాయలు, ధర్మపురి ఉగ్ర నరసింహస్వామి ఆలయ నిర్మాణ, పునర్నిర్మాణ పనులకు 10 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని తెలిపారు. దేవాలయాల అభివృద్ధితో పాటు పుష్కర ఘాట్లు, ఇతర మౌలిక సదుపాయాల కల్పనకు సుమారు 1 వేయి కోట్ల రూపాయలు, ప్రధాన దేవాలయాల అభివృద్ధికి సుమారు 1 వేయి కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందని, కందకుర్తి, మంథని తదితర ప్రాంతాలలోని ఆలయాలు, ఘాట్ల అభివృద్ధి పనులను చేపట్టడం జరుగుతుందని తెలిపారు. దేవాలయాలలో ఇప్పటికే సుమారు 40 శాతం పనులు పూర్తయ్యాయని, మిగిలిన పనులను పుష్కరాల నాటికి పూర్తి చేసే లక్ష్యంతో ముందుకు సాగుతున్నామని తెలిపారు. టెండర్ల ప్రక్రియ పూర్తయిన పనులను కాంట్రాక్టర్లు ప్రారంభించారని, పనుల నాణ్యతపై ప్రత్యేక దృష్టి సాధించడం జరుగుతుందని తెలిపారు. జిల్లా కలెక్టర్లు వారానికొకసారి సమీక్షలు నిర్వహిస్తూ పనుల పురోగతిని పర్యవేక్షిస్తున్నారని తెలిపారు. మంచిర్యాల జిల్లాలోని గూడెం గుట్ట ఆలయ అభివృద్ధికి 58 కోట్ల రూపాయలు మంజూరు చేయడం జరిగిందని, అక్కడి రాతి నిర్మాణ పనుల కారణంగా కొన్ని పనులకు అదనపు సమయం పట్టే అవకాశం ఉన్నప్పటికీ, పుష్కరాల సమయంలో భక్తులకు దర్శనానికి ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అవసరమైన సౌకర్యాలు కల్పించడం జరుగుతుందని తెలిపారు. పుష్కర ఘాట్ల నిర్మాణానికి సంబంధించి తవ్వకం పనులు ప్రారంభమయ్యాయని, నీటిమట్టం ఎక్కువగా ఉన్న ప్రాంతాలలో పరిస్థితులకు అనుగుణంగా పనులు చేపడతామని తెలిపారు. భక్తుల భద్రత, సౌకర్యాలను దృష్టిలో ఉంచుకుని నిర్మాణాలను ప్రణాళికాబద్ధంగా పూర్తి చేస్తామని తెలిపారు. పుష్కరాల సందర్భంగా టెంట్ సిటీలు, పార్కింగ్ స్థలాలు, త్రాగునీరు, ఇతర మౌలిక సదుపాయాలను ఏర్పాటు చేయడానికి ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. పోలీసు శాఖకు అవసరమైన బడ్జెట్ కేటాయించామని, ట్రాఫిక్ నియంత్రణ, జనసమూహాల నిర్వహణ కోసం ఆధునిక సాంకేతిక పరిజ్ఞానంతో పాటు కృత్రిమ మేధస్సు ఆధారిత వ్యవస్థలను వినియోగించేందుకు ప్రణాళికలు రూపొందించడం జరుగుతుందని తెలిపారు. పుష్కరాల సందర్భంగా గోదావరి తీరంలోని ప్రధాన ఘాట్ల వద్ద గోదావరి హారతి నిర్వహించడంతో పాటు భక్తి, ఆధ్యాత్మికత ఉట్టిపడే సాంస్కృతిక కార్యక్రమాలను ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. గోదావరి తీరంలోని 67 ఘాట్లకు కలిపి ప్రాథమిక అంచనాల ప్రకారం సుమారు 5 నుంచి 6 కోట్ల మంది భక్తులు వచ్చే అవకాశం ఉందని తెలిపారు. పుష్కరాల సమయంలో తాత్కాలిక వసతి, ఇతర సౌకర్యాల ఏర్పాట్లకు సంబంధించి ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని తెలిపారు. 2027 జూన్ 26 నుంచి జూలై 7 వరకు జరగనున్న గోదావరి పుష్కరాలను విజయవంతం చేసేందుకు ప్రభుత్వం అన్ని విధాలా సన్నద్ధమవుతోందని తెలిపారు. పట్టణంలోని కాలేజ్ రోడ్డులో గల గోదావరి తీరం వద్ద పుష్కర ఘాట్ ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం చెన్నూర్ పట్టణంలోని గోదావరి తీరం వద్ద కొనసాగుతున్న పుష్కర ఘాట్ పనులను జిల్లా కలెక్టర్, చెన్నూర్ తహసిల్దార్ మల్లికార్జున్, మున్సిపల్ కమిషనర్ మారుతి ప్రసాద్, చైర్మన్ పెద్దింటి పద్మ, మండల పరిషత్ అభివృద్ధి అధికారి అజ్మత్ అలీ లతో కలిసి పరిశీలించారు. పుష్కర ఘాట్ ఏర్పాటు పనులను నాణ్యత ప్రమాణాలతో త్వరగా పూర్తిచేయాలని అధికారులకు సూచించారు. మండల కేంద్రంలోని చెరువు వద్ద పర్యాటక ప్రాంత అభివృద్ధి అంశంపై పరిశీలించారు. పట్టణంలోని మదన పోచమ్మ ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో నీటిపారుదల, దేవాదాయ శాఖల అధికారులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మెస్సి మూవీ టీమ్ చేతుల మీదుగా చందు నాయక్‌కు సన్మానం

జన సముద్రం న్యూస్ అక్టోబర్ 24.దేవరకొండ. నల్గొండ జిల్లా.ప్రతినిధి. ఎండీ. తన్వీర్



చందు నాయక్ కార్యాలయంలో మెస్సి మూవీ టీం సభ్యులు మూవీలో ఒక సాంగ్ ని చూపించి మరియు మెస్సి మూవీ సినిమా స్టోరీని చందు నాయక్ కి వినిపించారు నవంబర్ 14 చిల్డ్రన్స్ డే సందర్భంగా నవంబర్ 13 కు రిలీజ్ కావున చందు నాయక్ కి మెస్సి మూవీ టీం సభ్యులు ప్రమోషన్ మరియు సపోర్టు కొరకు వారి కార్యాలయంలో ఘనంగా సన్మానం కార్యక్రమం నిర్వహించారు అనంతరం చందు నాయక్ మాట్లాడుతూ మెస్సి మూవీ సినిమా స్టోరీ ని వినడం జరిగింది పిల్లలు డ్రగ్స్ మత్తు పదార్థాలు మరియు మొబైల్ ఫోన్ లకు బానిసలై చదువు ఆటలకు దూరమై చెడిపోతున్న ప్రస్తుత పరిస్థితులో చదువుతోపాటు స్పోర్ట్స్ భవిష్యత్తును ఎలా మార్చగలదని ఈ సినిమా తెరకెక్కించిన కథ కావున దేవరకొండ నియోజకవర్గ కళాకారులు మరియు ప్రజలు మీ పిల్లలను ఈ సినిమాను చూపించి కొంతైనా స్పోర్ట్స్ పై అవగాహన కల్పించే విధంగా చూడాలని ప్రజలను చందు నాయక్ కోరారు కావున ఈ సినిమాని అందరూ చూసి ఆదరించాల్సిందిగా కోరారు మెస్సి మూవీ టీం సభ్యులకు ధన్యవాదాలు తెలియజేసి ఈ సినిమా మంచి సక్సెస్ అవుతుందని అన్నారు ఈ కార్యక్రమంలో పిట్ల సిద్ధు, అనిల్, నరేష్, మెస్సి మూవీ టీం సభ్యులు తదితరులు పాల్గొన్నారు

## అఖిలపక్షం నుంచి ఈటల రాజేందర్, మల్లారెడ్డి వైదొలగాలి

**•డంపింగ్ యార్డు సమస్యకు పరిష్కారం చూపని అఖిలపక్షంలో ఉండాల్సిన అవసరం లేదు -- సీపీఐ(ఎంఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి షేక్ షావ**

(జనసముద్రం జవహర్ నగర్ అక్టోబర్ -24)



జవహర్‌నగర్ రాంకీ చెత్త డంపింగ్ యార్డు బాధిత ప్రజల పర్యావరణ పరిరక్షణ, జీవించే హక్కు, ఆరోగ్య భద్రత కోసం గత ఐదు నెలలుగా జవహర్‌నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో చేపడుతున్న ఉద్యమానికి ప్రజల్లో పెరుగుతున్న మద్దతును సీపీఐ(ఎంఎల్) చంద్రపుల్లారెడ్డి పార్టీ కేంద్ర కమిటీ కార్యదర్శి షేక్ షావలి స్వాగతించారు. ప్రజల్లో పెరిగిన చైతన్యాన్ని చూసి ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి పోటీపడి ఆమరణ నిరాహార దీక్షలు, సన్నాహక సమావేశాల ప్రకటనలు చేయడాన్ని ఆయన స్వాగతించారు.

మే 4న, ఆ తర్వాత మే 24న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన అఖిలపక్ష సమావేశాల ద్వారా డంపింగ్ యార్డు పరిసర ప్రాంతాల ప్రజలకు ఎలాంటి పరిష్కారం లభించలేదని షేక్ షావలి విమర్శించారు. ప్రజా సమస్యకు పరిష్కారం చూపని అఖిలపక్షంలో కొనసాగాల్సిన అవసరం ఎంపీ, ఎమ్మెల్యేలకు లేదని, వెంటనే ఆ బాధ్యతల నుంచి వైదొలుగుతున్నట్లు ఈటల రాజేందర్, మల్లారెడ్డి ప్రకటించాలని డిమాండ్ చేశారు.

డంపింగ్ యార్డు తొలగింపు కోసం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఏం చేయడానికైనా సిద్ధంగా ఉందని ఎంపీ ఈటల రాజేందర్ ప్రకటించిన నేపథ్యంలో, డంపింగ్ యార్డుకు కేంద్ర కాలుష్య నియంత్రణ మండలి ఇచ్చిన కీలక అనుమతులను ఉపసంహరించుకునేలా కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకురావాలని కోరారు. ప్రజల ప్రత్యక్ష భాగస్వామ్యంతో ఉద్యమాన్ని బలోపేతం చేయడంతో పాటు, బాధిత ప్రజల్లో నెలకొన్న భయాలు, అపోహలను తొలగించేందుకు ఎంపీ, ఎమ్మెల్యేలు నిజాయితీగా కలిసి పనిచేయాలని సూచించారు.

లేనిపక్షంలో ప్రజా సమస్యపై వారికి ఉన్నది నిజమైన ప్రేమ కాదని, కేవలం రాజకీయ మైలేజీ కోసమే ప్రకటనలు చేస్తున్నారనే అభిప్రాయం ప్రజల్లో ఏర్పడే ప్రమాదం ఉందని స్పష్టం చేశారు. బాధిత ప్రాంతాల ప్రజలు ఏ పార్టీకి వ్యతిరేకం కాదని, అదే సమయంలో ఏ నాయకుడికీ ప్రత్యేకంగా అనుకూలం కాదనే విషయాన్ని ప్రజాప్రతినిధులు గుర్తించాలని అన్నారు.

ప్రస్తుతం రాజకీయాలకు అతీతంగా డంపింగ్ యార్డు ఎత్తివేతే స్థానిక ప్రజల తక్షణ అవసరమని, ఈ లక్ష్యంతో ముందుకు వస్తే ఎవరు నిరాహార దీక్ష చేపట్టినా ప్రజలు స్వాగతిస్తారని పేర్కొన్నారు. అయితే, విడివిడిగా కార్యక్రమాలు నిర్వహిస్తూ ప్రజలను విభజించవద్దని హితవు పలికారు.

ధమ్మాయిగూడ జేఏసీ నుంచి జవహర్‌నగర్ ప్రజా హక్కుల పరిరక్షణ పోరాట కమిటీ వరకు, ప్రస్తుతం జవహర్‌నగర్ డంపింగ్ యార్డు ఎత్తివేత పోరాట కమిటీ (జేఏసీ) ఆధ్వర్యంలో కొనసాగుతున్న ఉద్యమంలో భాగస్వాములైన వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, పౌర ప్రజాస్వామిక ఉద్యమ నాయకులు, మీడియా ప్రతినిధులతో కలిసి ఐక్య కార్యాచరణ రూపొందించాలని షేక్ షావలి కోరారు. ఎంపీ ఈటల రాజేందర్, ఎమ్మెల్యే మల్లారెడ్డి సంయుక్తంగా పనిచేస్తూ డంపింగ్ యార్డు ఎత్తివేత కోసం సమష్టి పోరాటానికి ముందుకు రావాలని డిమాండ్ చేశారు.

# సూరారం నుంచి బి జె పి రాష్ట్ర కార్యవర్గానికి తక్కళ్లపెల్లి సంపత్‌రావు

**నాలుగు దశాబ్దాల రాజకీయ అనుభవానికి గుర్తింపు**

ఎల్కతుర్తి, అక్టోబర్ 24 (జనసముద్రం)



హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం సూరారం గ్రామానికి చెందిన తక్కళ్లపెల్లి సంపత్‌రావు బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నియమితులై బాధ్యతలు స్వీకరించారు.ఈ సందర్భంగా ఎల్కతుర్తి మండలానికి రాష్ట్రస్థాయి పదవి దక్కడంపై బీజేపీ నాయకులు, కార్యకర్తలు హర్షం వ్యక్తం చేస్తున్నారు.బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు రాంచందర్ రావు ఆధ్వర్యంలో సంపత్‌రావుకు రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా బాధ్యతలు అప్పగించినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి. సుమారు నాలుగు దశాబ్దాల రాజకీయ అనుభవం కలిగిన ఆయన గతంలో ఒకసారి ఉపసర్పంచిగా, మరోసారి గ్రామ సర్పంచిగా పనిచేశారు. గ్రామస్థాయి నుంచి రాజకీయ ప్రస్థానాన్ని కొనసాగిస్తూ ప్రజాసేవలో తనదైన అనుభవాన్ని సంపాదించుకున్నారు.

సూరారం గ్రామానికి చెందిన నాయకుడికి రాష్ట్రస్థాయిలో పార్టీ బాధ్యతలు లభించడం పట్ల గ్రామస్థులు, బీజేపీ శ్రేణులు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఆయన నియామకంతో సూరారం గ్రామానికి, ఎల్కతుర్తి మండలానికి గుర్తింపు లభించిందని పార్టీ నాయకులు పేర్కొన్నారు.రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా బాధ్యతలు చేపట్టిన తక్కళ్లపెల్లి సంపత్‌రావుకు పలువురు బీజేపీ నాయకులు, కార్యకర్తలు అభినందనలు తెలియజేస్తున్నారు.

## విద్యుత్ ఆదాలో భాగంగా పొదుపు చర్యలు : ఎంపీడీవో సంకీర్త్ .

పినపాక నియోజకవర్గం ప్రతినిధి, జన సముద్రం న్యూస్,అక్టోబర్ 24.



రాబోయే రోజుల్లో 'ఎల్ నినో' ప్రభావం వల్ల ఉష్ణోగ్రతలు, విద్యుత్ కొరత ఏర్పడే అవకాశం ఉన్నందున, తెలంగాణ ప్రభుత్వ ఆదేశాల మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, పినపాక మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందస్తు విద్యుత్ ఆదా చర్యలు చేపట్టిందని ఎంపీడీవో సంకిర్త్ ఒక ప్రకటన విడుదల చేశారు.దీనిలో భాగంగా ప్రభుత్వ కార్యాలయాలు, ప్రజా భవనాలలో ఏసీ లను అవసరాల నిమిత్తం వాడాలని , అవసరం లేని లైట్లు, ఫ్యాన్లు, కంప్యూటర్లను ఆపివేయాలని సూచించారు. ప్రతి ఆఫీసులో ఒక 'నోడల్ అధికారి'ని నియమించాలి. నీటి లీకేజీలను అరికట్టి, ట్యాంకులు నిండగానే పంపులను ఆఫ్ చేయాలని, అనవసరంగా మోటార్లు నడపరాదని పేర్కొన్నారు పగటిపూట వెలిగే వీధి దీపాలను గుర్తించి ఆపివేయాలి ఎక్కువగా ఎల్ ఈ డి లైట్లను వాడాలని తెలిపారు. స్టార్ రేటింగ్ ఉన్న సాధనాలు వాడాలని, వాడని సమయాల్లో ఛార్జర్లు, టీవీల స్విచ్ ఆఫ్ చేయాలని సూచించారు.పాఠశాలలు, అంగన్వాడీలులో సహజ గాలి, వెలుతురును ఉపయోగిస్తూ, బడి ముగిసే సమయానికి విద్యుత్ పరికరాలన్నీ బంద్ చేయాలన్నారు.సౌర విద్యుత్ ప్రోత్సాహం, ట్రాన్స్‌ఫార్మర్ లోడ్ నియంత్రణ, వాట్సాప్/గ్రామసభల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలన్నారు. గ్రామ పంచాయతీ కార్యదర్శులు తమ పరిధిలోని అనవసర విద్యుత్ వినియోగాన్ని గుర్తించి చర్యలు చేపట్టి ఎంపీడీవో కార్యాలయానికి నివేదిక సమర్పించాలని తెలిపారు.

# సీఎం రేవంత్ మహారాష్ట్ర పర్యటన..

# కేఆర్ఎంబీ సమావేశం వాయిదా

హైదరాబాద్: సోమవారం జరగాల్సిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు (ఖ=వీదీ) సమావేశం వాయిదా పడింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల మధ్య కృష్ణా జలాల్లో వాటా, ఇతర అంశాలపై చర్చించేందుకు ఈ నెల 26న కేఆర్ఎంబీ 21వ సమావేశం ఏర్పాటు చేశారు. అయితే తుమ్మిడిహెట్టి విషయమై చర్చించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అదే రోజు ముంబయి వెళ్తున్నందున... తాము కూడా వెళ్లాల్సి ఉంటుందని, బోర్డు సమావేశానికి హాజరు కావడం వీలు కాదని తెలంగాణ ఇంజినీర్ ఇన్ చీఫ్ తెలిపారు. ఈ మేరకు ఆయన కేఆర్ఎంబీకి లేఖ రాశారు. సోమవారం తలపెట్టిన సమావేశం వాయిదా వేయాలని కోరారు. తెలంగాణ విజ్ఞప్తి మేరకు సమావేశాన్ని వాయిదా వేసిన కృష్ణా నదీ యాజమాన్య బోర్డు... తదుపరి సమావేశం మంగళవారం నిర్వహించనున్నట్లు తెలిపింది. ఈ మేరకు రెండు రాష్ట్రాలకు సమాచారం అందించింది.

# పి.ఎం. రహత్ పథకం ద్వారా రోడ్డు ప్రమాద బాధితులకు చికిత్స

**•రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు,**

**జనసముద్రం న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి అక్టోబర్ 24, 2026:**
పి.ఎం. రహత్ పథకం ద్వారా రోడ్డు ప్రమాద బాధితులకు 1 లక్ష 50 వేల రూపాయల వరకు ఉచిత చికిత్స అందించడం జరుగుతుందని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి ఉన్నతాధికారులతో కలిసి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, అదనపు కలెక్టర్లు, పోలీస్ ఉన్నతాధికారులు, సంబంధిత శాఖల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి మాట్లాడుతూ రహదారి ప్రమాదాలలో గాయపడిన బాధితులకు సత్వర వైద్య సహాయం అందించి, ప్రాణాలను కాపాడటమే లక్ష్యంగా కేంద్ర ప్రభుత్వం పి.ఎం. రహత్ పథకాన్ని అమలు చేస్తుందని, ఈ పథకం క్రింద పోలీసుల ఆమోదం పొందిన కేసులలో అర్హులైన రహదారి ప్రమాద బాధితులకు గరిష్ఠంగా 1 లక్ష 50 వేల రూపాయల వరకు ఉచిత చికిత్స అందించేందుకు అవకాశం ఉందని తెలిపారు. ప్రమాదం జరిగిన తేదీ నుంచి గరిష్ఠంగా 7 రోజుల వ్యవధికి సంబంధించిన చికిత్సా సదుపాయం ఉంటుందని, రోడ్డు ప్రమాద వివరాలను నిర్ధారించేందుకు జిల్లా పోలీసులకు 24 గంటల గడువు ఉంటుందని, ట్రాన్సాక్షన్ మేనేజ్‌మెంట్ సిస్టమ్ 2.0, ఎలక్ట్రానిక్ డిటైల్డ్ యాక్సిడెంట్ రిపోర్ట్ ద్వారా బాధితుల వివరాలు, ప్రమాద వివరాలు, కేసు స్థితిని అనుసంధానించడం జరుగుతుందని తెలిపారు. 112 అత్యవసర సేవలతో అనుసంధానం ద్వారా ప్రమాద



బాధితులకు సత్వర వైద్య సహాయం అందించే వ్యవస్థను బలోపేతం చేయడం జరిగిందని, బాధితులకు అందించిన చికిత్సకు సంబంధించి ఆసుపత్రులకు సకాలంలో చెల్లింపులు జరిగేలా చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. రహదారి ప్రమాద బాధితుడు నేరుగా ఆసుపత్రిలో చేరినప్పుడు, బాధితుడి వివరాలను టి ఎం ఎస్ వ్యవస్థలో నమోదు చేసి ప్రత్యేక బాధితుడి గుర్తింపు సంఖ్య కేటాయిస్తారని, ప్రమాద స్థలం, బాధితుడి వివరాలను సంబంధిత డి.ఎస్.పి. కార్యాలయం / పోలీస్ స్టేషన్‌కు పంపిస్తారని, సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులు ప్రమాద స్థలాన్ని, ప్రమాదంలో బాధితుడి ప్రమేయాన్ని పరిశీలించి, ఇప్పటికే నమోదైన ప్రమాద కేసుతో బాధితుడి వివరాలను అనుసంధానిస్తారని తెలిపారు. అవసరమైతే కొత్త ప్రమాద కేసు గుర్తింపు సంఖ్యను రూపొందిస్తారని, అనంతరం ఈ డి ఎ ఆర్ లోని బాధితుడి గుర్తింపు సంఖ్యను టి ఎం ఎస్ బాధితుడి గుర్తింపు సంఖ్యతో అనుసంధానించి, సంబంధిత సమాచారాన్ని ఆసుపత్రికి అందిస్తారని తెలిపారు. పథకం అమలులో జాతీయ ఆరోగ్య ప్రాధికార సంస్థ, రోడ్డు రవాణా – రహదారుల మంత్రిత్వ శాఖ, పోలీస్ శాఖ, ఆసుపత్రులు, జనరల్ ఇన్సూరెన్స్ కౌన్సిల్ తదితర వ్యవస్థలు సమన్వయంతో పనిచేస్తాయని, పథకం అమలును పర్యవేక్షించేందుకు జిల్లా స్థాయిలో సంబంధిత అధికారులు చర్యలు తీసుకుంటారని తెలిపారు.



రహదారి ప్రమాద బాధితులకు సకాలంలో వైద్య సహాయం అందించడం, చికిత్సా ప్రక్రియను వేగవంతం చేయడం, ఆసుపత్రులు, పోలీసుల మధ్య సమన్వయాన్ని మెరుగుపరచడం ఈ పథకం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.
వీడియో కాన్ఫరెన్స్ అనంతరం జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అధికారులతో మాట్లాడుతూ పి.ఎం. రహత్ పథకం అమలు విధానంపై సంబంధిత డేటా ఎంట్రీ ఆపరేటర్లకు సమగ్ర శిక్షణ అందించాలని అధికారులను ఆదేశించారు. పథకానికి సంబంధించిన విధివిధానాలు, బాధితుల వివరాల నమోదు, సంబంధిత శాఖల మధ్య సమన్వయం వంటి అంశాలపై అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. జిల్లాలో పథకం అమలులో ఎలాంటి లోపాలు లేకుండా, నిర్దేశించిన విధానాలను ఖచ్చితంగా పాటిస్తూ పి.ఎం. రహత్ పథకాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని, రోడ్డు ప్రమాద బాధితులకు సకాలంలో వైద్య సహాయం అందేలా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని తెలిపారు.
ఈ కార్యక్రమంలో డి.సి.పి. ఎ.భాస్కర్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి నరేందర్ రాథోడ్, జిల్లా రవాణా అధికారి, ఆరోగ్యశ్రీ జిల్లా మేనేజర్ సత్యనారాయణ, జైపూర్ ఎ.సి.పి. వెంకటేశ్వర్లు, ఈ డి ఎ ఆర్ జిల్లా మేనేజర్ శ్రీనివాస్, సంబంధిత అధికారులు తదితరులుపాల్గొన్నారు.

# :పేదల ఆత్మబంధువు స్వర్గీయ విజయలక్ష్మి...

**•డోకిపర్రు అభివద్ధికి మెయిల్‌కు బాసటగా నిలిచిన విజయలక్ష్మి...**

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.24.**
మండలంలోని డోకిపర్రు సకల మౌలిక వసతులతో అభివద్ధి చెందిందంటే ఆ గ్రామ మాజీ సర్పంచి పురిటిపాటి వీరారెడ్డి, విజయలక్ష్మి దంపతుల పాత్ర ఎంతో ఉంది. రోడ్లు, మంచినీరు, గ్యాస్ వంటి సకల మౌలిక వసతులను సమకూర్చటంలో మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ (మెయిల్) సంస్థ అధినేత పురిటిపాటి వేంకట క్రిష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులకే సాధ్యమైంది. కాగా ఆ మెయిల్‌కు తొలినాళ్లలోనే స్వర్గీయ పురిటిపాటి విజయలక్ష్మి బాసటగా నిలిచారు. విజయలక్ష్మి లేకపోయినా...గ్రామంతో పాటు చుట్టుపక్కల చేసిన అభివద్ధి ఆమెను ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నాయి. గుడ్లవల్లేరు మండలాన్ని పీ4 పథకం కింద తీసుకోక ముందే మెయిల్ వారు కార్పొరేట్ సోషల్ రెస్పాన్స్‌బులిటీ(సీఎస్ఆర్) కింద తమ స్వగ్రామం డోకిపర్రును దత్తత తీసుకుని అభివద్ధి చేస్తూ వస్తున్నారు. 20ఏళ్ల క్రితం నుంచే మెయిల్ అధినేత పురిటిపాటి క్రిష్ణారెడ్డి తల్లిదండ్రులు, గ్రామ మాజీ సర్పంచి పురిటిపాటి వీరారెడ్డి, విజయలక్ష్మి డోకిపర్రులో పలు సేవా కార్యక్రమాలను పేదలకు చేపట్టి మెయిల్‌కు బాసటగా నిలిచారు. వీరారెడ్డి గ్రామ సర్పంచి కావటంతో గ్రామమంతా ఒకతాటి మీద నడుస్తూ...గ్రామం సమిష్టిగా గ్రామస్తులు సమిష్టిగా అభివద్ధి చేసుకున్నారు. ఆ అభివద్ధిలో విజయలక్ష్మి ముఖ్య పాత్ర వహించారు. ఏ అభివద్ధి కార్యక్రమమైనా గ్రామంలో విజయలక్ష్మి చేతుల మీదుగానే మెయిల్ వారు ప్రారంభించేవారు.



ముఖ్యంగా మెయిల్ వారు పేదలకు అందించే సేవల్లో ఆమె ముఖ్య భూమిక పోషించేవారు.
దివంగత విజయలక్ష్మి చేసిన సేవలెన్నో...
-- గర్భిణులకు పౌష్టికాహార పంపిణీ.
-- వద్ధులకు పింఛన్లు అందజేత.
-- జెడ్పీ హైస్కూల్లో రూ.5లక్షలతో రోడ్డు, స్కూల్ రిపేర్లు, కరెంట్, ఫ్యాన్లు ఏర్పాటు.
-- స్మశాన వాటికకు ప్రహరీ గోడ నిర్మాణం.
-- ఉచితంగా వాటర్ ప్లాంట్‌లో మంచినీటిని గ్రామస్తులకు పంపిణీ.
-- గ్రామంలో రోడ్లు వేయటం.
-- సొంత నిధులతో గ్రామ పంచాయితి భవన నిర్మాణం.
ఎన్నెన్నో అభివద్ధి పనులు...
గ్రామంలో ఇంటింటికీ సురక్షిత మంచినీటి ట్యాప్‌లను ఏర్పాటు చేసి గ్రామంలో 6వేల మంది జనాభాకు రూ.4కోట్ల సొంత నిధులతో మంచినీటి పథకాన్ని నిర్వహిస్తున్నారు. మోడ్రన్ మరుగుదొడ్లను పేద కుటుంబాలకు అందించారు. వివాహాది శుభ కార్యక్రమాలకు కల్యాణ మండపాన్ని ఏర్పాటు చేశారు. రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలను చేపట్టారు. గ్రామంలోని 1,500ఇళ్లకు గ్యాస్ ఇచ్చేందుకు 20కిలోమీటర్ల మేరకు పైపులైన్ల నిర్మాణం చేశారు. ఒక్క వంట గ్యాస్ బండకు అయ్యే ఖర్చులో 40శాతం ఖర్చు వినియోగదారులకు ఆదా అయ్యే విధంగా ఈ గ్యాస్‌ను పంపిణీ చేస్తున్నారు. ఈ విధానం ఉమ్మడి కష్ణాజిల్లాకు కూడా అమలు చేశారు.
అన్ని వర్గాలకు మేలు...
-- పురిటిపాటి వీరారెడ్డి, మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్ ప్రతినిధి, మాజీ సర్పంచి
గ్రామంలో రాజకీయ, కుల, మతాలకతీతంగా అడిగిన వారికి లేదనకుండా అన్ని వర్గాల ప్రజలకు మేలు చేయడమే ధ్యేయంగా డోకిపర్రును ఆనాడు దత్తత తీసుకోవటం జరిగింది. గ్రామంలో అభివద్ధి పనుల కోసం గ్రామస్తులు అందరూ కలిసి కషి చేస్తున్నారు. విజయలక్ష్మి సేవల్లో పేదలకే ఎక్కువ ప్రాధాన్యత ఉండేది.
గ్రామాభివద్ధిలో సమిష్టి సహకారం...
-- పురిటిపాటి కష్ణారెడ్డి, సుధారెడ్డి దంపతులు(మెయిల్, సుధారెడ్డి పౌండేషన్ అధినేతలు)
ఇప్పట్లో నిర్వహిస్తున్న పీ4 పథకంతో పాటు సీఎస్ఆర్ కింద విజయలక్ష్మి ఆశీస్సులతో అందరి సహకారంతోనే గ్రామాభివద్ధి సాధిస్తున్నాం. మహిళల ఇబ్బందులను దష్టిలో పెట్టుకునే ఇంటింటికీ గ్యాస్, కుళాయిలను అందించాం. గ్రామంలో అందరూ పరిపూర్ణ ఆరోగ్యంతో క్షేమంగా ఉండేందుకు మా తరపున ఎలాంటి సహాయం చేసేందుకైనా సిద్ధంగా ఉన్నాం.

## భీమవరంలో లారీ బీభత్సం తప్పిన పెను ప్రమాదం!

**•ఫుట్‌పాత్‌పై బ్రేక్ ఫెయిల్ ద్విచక్ర వాహనదారులను ఢీకొన్న లారీ**

**•ధ్వంసమైన ద్విచక్ర వాహనాలు**

**•మహిళకు తీవ్ర గాయాలు ఆసుపత్రికి తరలింపు**

**భీమవరం అక్టోబర్ 24 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**



భీమవరం--గొల్లవానితిప్ప రహదారిలోని ఫుట్ పాత్ బిడ్జి వద్ద లారీ బీభత్సం సృష్టించింది. ఫుట్ పాత్‌పై ఉన్న నాలుగు బైక్ లారీ ఢీకొనడంతో అక్కడ ఉన్న పలు ద్విచక్ర వాహనాలు ధ్వంసమయ్యాయి. ఈ ఘటనలో ఓ మహిళకు గాయాలైనట్లు సమాచారం. లారీ బ్రేకులు ఫెయిల్ అయ్యి ద్విచక్ర వాహనం పైకి లారీ దూసుకు వెళ్లడంతో ప్రమాదం సంభవించినట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ ప్రమాదంలో షెల్టర్ కింద నిలిపి ఉంచిన ద్విచక్ర వాహనాలు చెల్లాచెదురుగా పడిపోయాయి. కొన్ని వాహనాలు తీవ్రంగా దెబ్బతిన్నాయి. ఈ ప్రమాదంలో గాయపడిన మహిళను స్థానికులు ఆసుపత్రికి తరలించినట్లు తెలిసింది. ప్రమాదం జరిగిన సమయంలో అక్కడ పెద్ద సంఖ్యలో ప్రజలు లేకపోవడంతో పెను ప్రమాదం తప్పినట్లు స్థానికులు భావిస్తున్నారు. రహదారులపై భద్రతపై ఆందోళన ఈ ఘటనతో రహదారుల పక్కన వాహనాలు నిలిపే ప్రాంతాల భద్రతపై ఆందోళన వ్యక్తమవుతోంది. వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రమాదకర ప్రాంతాల్లో తగిన భద్రతా చర్యలు చేపట్టాలని స్థానికులు కోరుతున్నారు. ఈ ప్రమాదానికి గల ఖచ్చితమైన కారణాలు, గాయపడిన మహిళ పరిస్థితి, పోలీసుల వివరాలు అధికారికంగా నిర్ధారించాల్సి ఉంది.

## జడ్పీటీసీ గా ఏకగ్రీవంగా ఎన్నికైన..

**బత్తుల అంకమరావు కి ధన్యవాదాలు తెలియజేసిన ఆంజినేయులు**

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం వెల్దుర్తి మండలం, అక్టోబర్ 24;**





పట్లవీడు తెలుగు దేశం పార్టీ సీనియర్ నాయకులు, పార్టీ కోసం అహర్నిశలు శ్రమించిన నాయకులు బత్తుల అంకమరావు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి ఆశీస్సులతో వెల్దుర్తి మండల జడ్పీటీసీ గా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా వెల్దుర్తి మండల క్లస్టర్ ఇంఛార్జ్ రొండి ఆంజనేయులు (ఎంఏ, ఎల్ఎల్ బి) తన హృదయ పూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు.

# 18, 22, 24వ వార్డుల్లో విస్తృతంగా ఎన్నికల ప్రచారం





**ప్రజలతో మమేకమైన ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్**

**జనసేన అభ్యర్థి తోట అరుణను భారీ మెజారిటీతో గెలిపించాలని విజ్ఞప్తి**

**నరసాపురం అక్టోబర్ జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**
నరసాపురం పట్టణంలో స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ఇందులో భాగంగా శనివారం పట్టణంలోని 18, 22, 24వ వార్డుల్లో రాష్ట్ర ప్రభుత్వ విప్, నరసాపురం ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ పర్యటించారు. ఆయా వార్డుల కౌన్సిలర్ అభ్యర్థులతో కలిసి ఆయన ఇంటింటి ప్రచారం నిర్వహిస్తూ ప్రజలను కలుసుకున్నారు. ప్రతి గడపకూ వెళ్లి ప్రజల సమస్యలపై ఆరా వార్డుల్లోని వివిధ వీధుల్లో పర్యటించిన బొమ్మిడి నాయకర్ ప్రజలను ఆప్యాయంగా పలకరిస్తూ వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న ఇబ్బందులు, వార్డుల అభివృద్ధికి చేపట్టాల్సిన చర్యలపై వివరాలు తెలుసుకున్నారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఈ సందర్భంగా వివరించారు. సంక్షేమ పథకాలు అభివృద్ధి కార్యక్రమాలపై వివరణ కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు. నరసాపురం పట్టణ రూపురేఖలు మార్చేలా చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను ప్రతి గడపకూ తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. పట్టణ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని ప్రజలకు తెలియజేశారు. తోట అరుణకు మద్దతివ్వాలని విజ్ఞప్తి ఈ సందర్భంగా జనసేన పార్టీ కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తోట అరుణకు ప్రజలందరూ తమ సంపూర్ణ మద్దతు తెలపాలని బొమ్మిడి నాయకర్ విజ్ఞప్తి చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఆమెను భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యే నేరుగా ప్రజల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకోవడం, ప్రభుత్వ సంక్షేమ పథకాలను వివరించడం ద్వారా పార్టీ శ్రేణుల్లోనూ, స్థానిక రాజకీయ వర్గాల్లోనూ ఎన్నికల సందడి నెలకొంది.

# భారీ ధరకు లడ్డు పాట

**తాటాకులగూడెం దుర్గమ్మ నవరాత్రుల ఉత్సవా లడ్డును తగ్గించుకున్న మామిళ్ళ లక్ష్మీపతి భవాని దంపతులు**

**జనసముద్రం న్యూస్ పోలవరం ప్రతినిధి**
ఏలూరు జిల్లా జీలుగుమిల్లి మండలం తాటియాకులగూడెం గ్రామంలో ఉన్నటువంటి శ్రీ కోదండరామ ఆలయంలో తొమ్మిది రోజుల శరన్నవ నవరాత్రుల ఉత్సవ కార్యక్రమంలో భవాని మాలలు వేసుకుని ఎంతో ప్రతిష్టాత్మకంగా పూజా కార్యక్రమాలు అలాగే దేవీ నవరాత్రులన్నీ ఎంతో చక్కగా విశిష్టత పూజలు అందుకున్నటువంటి లడ్డు ప్రసాదాన్ని అక్షరాల 12 వేల రూపాయలకు మామిళ్ళ లక్ష్మీపతి భవాని దంపతులు దక్కించుకోవడం జరిగింది ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు సత్యనారాయణ శర్మ మరియు గురు స్వామి కురాకుల దుర్గారావు పీఠాధిపతి మామిళ్ళ సీతారామయ్య హనుమాన్ గురుస్వామి మామిళ్ళ రామకృష్ణ భవాని మరియు తదితర భవానీలో మేకల మంగరాజు మామిళ్ళ నాగరాజు మేకల కాశి దుర్గ సాయి ఇంకా చాలామంది భవనిలో ఈ పూజా కార్యక్రమంలో భక్తులు పాల్గొన్నారు



# వెంకన్న దర్శనానికి పోటెత్తిన భక్తజనం...

**జనసముద్రం న్యూస్ గుడివాడ నియోజకవర్గం ప్రతినిధి సుబ్రహ్మణ్యం. అక్టోబర్.24.**
మండలంలోని డోకిపర్రు మహాక్షేత్రంలోని భూ సమేత శ్రీ వేంకటేశ్వర స్వామివారి ఆలయంలో స్వామివారిని దర్శించుకునేందుకు శనివారం భక్తజనం బారులు తీరటంతో ఆలయ ప్రాంగణమంతా కిక్కిరిసిపోయింది. భక్తులు తమ తమ మొక్కుబడులను భక్తి ప్రపత్తులతో తీర్చుకున్నారు. దూర ప్రాంతాల నుండి వచ్చిన వేలాది మంది భక్తులకు భారీ అన్న సమారాధనను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని మేఘా ఇంజినీరింగ్ అండ్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్స్ లిమిటెడ్(మెయిల్) అధినేత, దేవస్థాన వ్యవస్థాపక ధర్మకర్తలు పురిటిపాటి వేంకట కృష్ణారెడ్డి, సుధారెడ్డి ఆర్థిక సాయంతో జరిగిందని నిర్వాహకులు కొమ్మారెడ్డి బాపిరెడ్డి, విజయ భాస్కరమ్మ తెలిపారు. వేలాది మంది భక్తులు అన్న ప్రసాదాల్ని స్వీకరించారన్నారు. తొలుత స్వామివారికి విశేషాభిషేకాలతో పాటు ప్రత్యేక పూజల్ని వేద పండితులు చేపట్టారు. స్వామివారి దర్శనానికి అధికసంఖ్యలో భక్తులు బారులు తీరారు. స్వామివారు సర్వ పుష్పాలంకరణతో భక్తులకు దర్శనమిచ్చారు. స్వామివారిని దర్శించుకున్న భక్తులు తీర్థ ప్రసాదాల్ని స్వీకరించారు.



# ద్వారకాతిరుమలలో వైభవంగా ఎదుర్కోలు ఉత్సవం - నేడే స్వామివారి తిరుకల్యాణం





**జనసముద్రం న్యూస్/ఏలూరు జిల్లా/అక్టోబర్ 24/ద్వారకాతిరుమల**

ప్రముఖ పుణ్యక్షేత్రమైన ద్వారకా తిరుమల శ్రీ వెంకటేశ్వరస్వామి వారి ఆశ్వయుజ మాస తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలు అత్యంత వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజైన శనివారం స్వామివారు భక్తులకు వివిధ రూపాల్లో దర్శనమిచ్చారు. తెల్లవారుజామున స్వామివారు శ్రీరామ పాదుకా సమేత భరతుని అలంకారంలో భక్తులను అనుగ్రహించారు. ఉదయం బంగారు హనుమద్వాహనంపై స్వామివారిని అధిష్ఠింపజేసి పురవీధుల్లో ఊరేగించారు. అర్చకులు ప్రత్యేక పుష్పాలంకరణ చేసి హారతులు సమర్పించారు. మంగళ వాయిద్యాలు, మేళతాళాల నడుమ సాగిన గ్రామోత్సవం భక్తులకు కనులపండువగా నిలిచింది.రాత్రి నిర్వహించిన 'ఎదుర్కోలు ఉత్సవం' అత్యంత ఘనంగా జరిగింది. బ్రహ్మోత్సవాల్లో కీలక ఘట్టమైన ఈ ఉత్సవంలో స్వామివారి తరపున, అమ్మవారి తరపున అర్చకులు విడిపోయి నిర్వహించిన సంవాదం భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. స్వామివారి వంశ ప్రతిష్ఠను ఒకరు కొనియాడుతుంటే, అమ్మవారి వైభవం ముందు స్వామివారే తక్కువ అంటూ మరొకరు చేసిన సరదా వాదోపవాదాలు భక్తి వినోదాల కలయికగా నిలిచాయి.అనంతరం స్వామివారు వెండి శేషవాహనంపై పురవీధుల్లో ఊరేగుతూ భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అడుగడుగునా నీరాజనాలు అర్పించారు.
నేడే తిరుకల్యాణ మహోత్సవం:
ఎదుర్కోలు ఉత్సవం ముగియడంతో నేడు జరగనున్న ప్రధాన ఘట్టమైన శ్రీవారి తిరుకల్యాణ మహోత్సవానికి సర్వం సిద్ధమైంది. స్వామివారి కల్యాణాన్ని తిలకించేందుకు నలుమూలల నుంచి భక్తులు భారీగా తరలివస్తున్నారు. ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఆలయ ఈవో వి.త్రినాథరావు తెలిపారు.

# పట్టణంలోని ప్రతి వార్డులో పసుపు(తెలుగుదేశం) జెండా రెపరెపలాడాలి : యొనుమల కేశవరెడ్డి

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల టౌన్, అక్టోబర్ 24;**

త్వరలో జరగబోయే స్థానిక మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో భాగంగా మాచర్ల పట్టణంలోని 30వ వార్డులో టిడిపి సీనియర్ నాయకులు యొనుమల కేశవరెడ్డి, మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థి, వార్డు కౌన్సిలర్ అభ్యర్థి తరఫున వార్డులో ఇంటింటికి ప్రచార కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వార్డులోని ప్రజలతో ఆయన మాట్లాడుతూ.. తెలుగుదేశం పార్టీ మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థి యొనుమల సుష్మా కేశవ రెడ్డి, 30వ వార్డు కి చెందిన తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి అయిన షేక్ జానీ భాషా ను తమ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తు పై వేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని వార్డులోని ప్రజలను కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటికి



తిరుగుతూ మాచర్ల నియోజకవర్గం ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానంద రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గం అభివృద్ధిలో పరుగులు పెడుతుందని, ప్రతి ఇంటికి మంచినీటి కొళాయి అందిస్తారని ఆయన తెలిపారు. కూటమి ప్రభుత్వం అందిస్తున్న అనేక సంక్షేమ పథకాల గురించి, అభివృద్ధి, సంక్షేమం గురించి వార్డు లోని ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు. అనంతరం కౌన్సిలర్ అభ్యర్థి అయిన షేక్ జానీ భాష ప్రచార కార్యక్రమంలో భాగంగా వార్డులోని గడపగడపకు ప్రజలతో చిరునవ్వుతో ఆప్యాయంగా పలకరిస్తూ ముందుకు సాగుతూ తమ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తుకు వేసి గెలిపించాలని కోరారు. ఈ ప్రచార కార్యక్రమంలో పల్నాడు జిల్లా పార్లమెంటరీ సెక్రెటరీ శాంతి నాయుడు, శ్రీ లక్ష్మీ చెన్నకేశవ స్వామి దేవస్థానం ట్రస్ట్ బోర్డు ఛైర్మన్ కొమెర అనంత రాములు, టిడిపి నాయకులు దుర్భాగుల ప్రసాద్, బూత్ ఇంచార్జి మస్తాన్ వలి, పట్టణ తెలుగుదేశం పార్టీ ముస్లిం మైనార్టీ మాజీ అధ్యక్షుడు షేక్ అబ్దుల్ రసూల్. షేక్ జాన్ అహ్మద్, మాజీ కౌన్సిలర్ నటువ రవి, నారాయణరెడ్డి, పట్టణ మాజీ అధ్యక్షురాలు కండె పార్వతి, బీసీ నాయకులు బాదం బాయ్, జనసేన నాయకులు షేక్ ఫారుక్, తదితరులు పాల్గొన్నారు.

# ఈ నెల 27, 28 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు

- పల్లపు ప్రాంతాల్లో నివసించేవారు సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలి
- మత్స్యకారులు సముద్రంలో వేటకు వెళ్లొద్దు
- మొగల్తూరు ఎమ్మార్వో ఫరూక్

**మొగల్తూరు అక్టోబర్ 24 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి ధనుంజయ్**

ఈ నెల 27, 28 తేదీల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మొగల్తూరు తహసీల్దార్ ఫరూక్ సూచించారు. భారత వాతావరణ శాఖ నివేదిక ప్రకారం తుపాను ప్రభావం, వర్షాల నేపథ్యంలో ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన హెచ్చరించారు.

బలహీనమైన ఇళ్లలో నివసించేవారు జాగ్రత్త!

భారీ వర్షాల కారణంగా ప్రమాదాలు చోటుచేసుకునే అవకాశం ఉన్నందున తాత్కాలిక నివాసాలు, బలహీనమైన



నిర్మాణాల్లో ఉంటున్న ప్రజలు ముందస్తుగా వాటిని ఖాళీ చేసి సురక్షిత ప్రాంతాలకు వెళ్లాలని తహసీల్దార్ సూచించారు. వర్షాల సమయంలో పాత ఇళ్లు, శిథిలావస్థలో ఉన్న భవనాలు, ప్రమాదకర ప్రాంతాల్లో ఉండకుండా జాగ్రత్తలు పాటించాలన్నారు.

మత్స్యకారులు సముద్రంలోకి వెళ్లొద్దు

తుపాను ప్రభావం ఉండే అవకాశం నేపథ్యంలో మత్స్యకారులు సముద్రంలో చేపల వేటకు వెళ్లరాదని స్పష్టం




చేశారు. వాతావరణ పరిస్థితులు అనుకూలించే వరకు సముద్ర ప్రయాణాలకు దూరంగా ఉండాలని సూచించారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

భారీ వర్షాల సమయంలో ప్రజలు అధికారుల సూచనలు తప్పనిసరిగా పాటించాలని, అత్యవసర పరిస్థితులు ఎదురైతే వెంటనే సంబంధిత అధికారులకు సమాచారం అందించాలని తహసీల్దార్ ఫరూక్ కోరారు. వర్షాలు, తుపాను ప్రభావం నేపథ్యంలో ప్రజల భద్రతకు ప్రాధాన్యతనిస్తూ ముందస్తు జాగ్రత్తలు తీసుకోవాలని ఆయన సూచించారు.

# సంప్రదాయాల పండుగ.. సద్దుల బతుకమ్మ

## ఎడపల్లిలో ఘనంగా బతుకమ్మ సంబరాలు

**(జనసముద్రం న్యూస్)నిజామాబాద్ జిల్లా**



ఎడపల్లి: తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే సద్దుల బతుకమ్మ వేడుకలను ఎడపల్లిలో మహిళలు, ఆడపడుచులు సంప్రదాయబద్ధంగా జరుపుకుంటారు. దసరా అనంతరం వచ్చే సద్దుల బతుకమ్మ పండుగకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంది. వివిధ రకాల రంగురంగుల పూలతో బతుకమ్మలను అందంగా పేర్చి, ఆనందోత్సాహాల మధ్య వేడుకలు నిర్వహిస్తారు.

పుట్టింటికి వచ్చిన ఆడపడుచులు, అక్కాచెల్లెళ్లు, అన్నదమ్ములు, కుటుంబ సభ్యులు కలిసి ఈ వేడుకల్లో పాల్గొంటారు. బతుకమ్మల చుట్టూ చేరి సంప్రదాయ పాటలు పాడుతూ, ఆటపాటలతో సందడి చేస్తారు. మహిళలంతా ఐక్యంగా పాల్గొంటూ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల గొప్పతనాన్ని చాటిచెబుతారు.

ఎడపల్లిలో తరతరాలుగా వస్తున్న ఆచారాలను కొనసాగిస్తూ సద్దుల బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించడం విశేషం.

# మాచర్లలో తమ్మిశెట్టి ఏడుకొండలు ఆధ్వర్యంలో వైసీపీకి షాక్.. టీడీపీలో చేరిన 20 కుటుంబాలు



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల అక్టోబర్ 24;**

పల్నాడు జిల్లా మాచర్ల పట్టణంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. పట్టణంలోని 15వ వార్డుకు చెందిన 20 కుటుంబాలు వైసీపీని వీడి తెలుగుదేశం పార్టీలో చేరాయి. 15వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి తమ్మిశెట్టి ఏడుకొండలు ఆధ్వర్యంలో ఈ చేరికల కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా మాచర్ల పట్టణ టీడీపీ అధ్యక్షుడు కెమెర దుర్గారావు ముఖ్య అతిథిగా హాజరై, పార్టీలో చేరిన వారికి పసుపు కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వ ప్రజా రంజక పాలన, అభివృద్ధి కార్యక్రమాలకు ఆకర్షితులై వీరంతా టీడీపీ లో చేరినట్లు నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో జమలయ్య కనక రాజేంద్రప్రసాద్ శ్రీనివాసరావు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఘనంగా జరిగిన ఐజేయూ సభ్యుడు గాడిపర్తి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు

## ఆంధ్రజ్యోతి ఆర్ సి ఇంచార్జ్ గాడిపర్తి శ్రీనివాసరావు కు కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపిన పాత్రికేయ మిత్ర బృందం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, అక్టోబర్ 24 ;**

పల్నాడు జిల్లా, మాచర్ల నియోజకవర్గం, మాచర్ల పట్టణంలో ఆంధ్రజ్యోతి ఆర్ సి ఇంచార్జ్, ఐజేయూ సభ్యుడు గాడి పర్తి శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు నాగార్జునసాగర్ లో ఘనంగా జరిగాయి. ఈ వేడుకలో పలువురు మీడియా మిత్రులు, ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ మీడియా సహచర జర్నలిస్టులు పాల్గొని కేక్ కట్ చేసి గాడిపర్తి శ్రీనివాసరావుకు జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా మీడియా



మిత్రులు మాట్లాడుతూ, “జర్నలిజం రంగంలో గాడి పర్తి శ్రీనివాసరావు పలు దశాబ్దాలుగా సేవలందిస్తూ, నిజాయితీ, నిబద్ధతతో వార్తలను అందించడంలో తనదైన ముద్ర వేశారు. ప్రజల సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లడంలో ఎల్లప్పుడూ ముందుంటారు” అని కొనియాడారు.

వృత్తి పట్ల నిబద్ధత, నిజాయితీతో పనిచేస్తున్న ఆయన సేవలను ఈ సందర్భంగా సహచరులు అభినందించారు. పాత్రికేయ విలువలకు కట్టుబడి పనిచేస్తూ యువ జర్నలిస్టులకు ఆదర్శంగా నిలుస్తున్నారని పేర్కొన్నారు. కార్యక్రమానికి పలువురు స్థానిక ప్రముఖులు, ఐజేయూ సభ్యులు, మీడియా ప్రతినిధులు హాజరై శుభాకాంక్షలు తెలిపారు.

# ఆచంటలో రాజకీయవేడి పోటీకి సై అంటున్న తోటి కోడళ్ళు

## ఒకే పార్టీ నుంచి ఇద్దరు మహిళలు.. ఒకే లక్ష్యంతో రాజకీయ బరిలోకి!

**ఆచంట అక్టోబర్ జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**

పశ్చిమగోదావరి జిల్లా ఆచంట నియోజకవర్గంలో పెద్దమల్లం గ్రామంలో రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. ఒకే కుటుంబానికి చెందిన ఇద్దరు తోటి కోడళ్లు పెద్ద మల్లం గ్రామం నుంచి ఎంపీటీసీ అభ్యర్థులుగా వేరువేరు పార్టీల నుంచి ఎన్నికల బరిలో నిలవడం స్థానికంగా చర్చనీయాంశంగా మారింది. రాజకీయ నేపథ్యం ఉన్న కుటుంబానికి చెందిన ఈ ఇద్దరు



మహిళలు తమ రాజకీయ భవిష్యత్తు కోసం పోటీ పడుతుండటం ఆసక్తిని రేకెత్తిస్తోంది. ఒకరు వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీతో, మరొకరు జనసేన పార్టీతో రాజకీయంగా ముందుకు సాగడం లోకల్ సమరంలో ప్రాధాన్యత సంతరించుకుంది.

### కుటుంబ బంధం ఒకవైపు.. రాజకీయ పోటీ మరోవైపు!

సాధారణంగా కుటుంబ సభ్యులు ఒకే రాజకీయ పార్టీకి మద్దతుగా నిలుస్తుంటారు. అయితే ఆచంటలో మాత్రం ఒకే కుటుంబానికి చెందిన తోడికోడళ్లు వేర్వేరు పార్టీల వైపు నిలవడంతో రాజకీయ వాతావరణం వేడెక్కినట్లు కనిపిస్తోంది. కుటుంబ సంబంధాలు ఎలా ఉన్నప్పటికీ, రాజకీయంగా తమదైన గుర్తింపు సంపాదించుకోవాలనే ప్రయత్నం ఈ పరిణామంలో కనిపిస్తోంది.

### మహిళా నేతల మధ్య పోటీపై ఆసక్తి

స్థానిక రాజకీయాల్లో మహిళల పాత్ర పెరుగుతున్న నేపథ్యంలో, ఈ ఇద్దరు మహిళల రాజకీయ ప్రయాణం ప్రాధాన్యత సంతరించుకుంది. వీరి రాజకీయ నిర్ణయాలు, ప్రజల్లో ఉన్న ఆదరణ, ఆయా పార్టీల మద్దతు భవిష్యత్తులో ఎలాంటి ప్రభావం చూపుతాయన్నది ఆసక్తికరంగా మారింది. ఆచంట రాజకీయాల్లో ఈ తోటికోడళ్ల పోటీ ఎలాంటి మలుపులు తిరుగుతుంది కుటుంబ బంధాలు రాజకీయాలపై ప్రభావం చూపుతాయా? లేక రాజకీయ లక్ష్యాలే ప్రధానమవుతాయా? అన్నది వేచి చూడాల్సిందే.

# కన్నుల పండుగగా శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఊరేగింపు!

## భవాని కాలనీలో భక్తిశ్రద్ధలతో నవరాత్రి ఉత్సవాల ముగింపు

**మొగల్తూరు అక్టోబర్ 24 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**

నవరాత్రి ఉత్సవాల ముగింపు సందర్భంగా మొగల్తూరు భవాని కాలనీలో కొలువై ఉన్న శ్రీశ్రీశ్రీ కనకదుర్గమ్మ అమ్మవారి ఊరేగింపు కన్నుల పండుగగా సాగింది. కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో అమ్మవారిని ప్రత్యేకంగా అలంకరించి నిర్వహించిన ఈ ఊరేగింపు భక్తులను విశేషంగా ఆకట్టుకుంది. ప్రత్యేక అలంకరణ భక్తుల సందడి! నవరాత్రి ఉత్సవాల ముగింపు వేళ అమ్మవారిని ప్రత్యేక అలంకరణతో తీర్చిదిద్ది భక్తులకు దర్శనమిచ్చేలా ఏర్పాట్లు చేశారు. భక్తి శ్రద్ధలతో నిర్వహించిన అమ్మవారి ఊరేగింపులో స్థానికులు ఉత్సాహంగా పాల్గొన్నారు.





అమ్మవారి నామస్మరణతో భవాని కాలనీలో ఆధ్యాత్మిక వాతావరణం నెలకొంది. చిన్నారుల వేషధారణ ప్రత్యేక ఆకర్షణ

గ్రామంలోని చిన్నారులు వివిధ వేషధారణలతో ఊరేగింపులో పాల్గొనడం ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. చిన్నారుల సంప్రదాయ వేషాలు, వారి ఉత్సాహం చూపరులను ఆకట్టుకున్నాయి. నవరాత్రి ఉత్సవాల ముగింపు వేడుకలు భక్తుల ఆనందోత్సాహాల మధ్య ఘనంగా సాగాయి. కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఏర్పాట్లు అమ్మవారి ఊరేగింపు విజయవంతంగా నిర్వహించేందుకు కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. గ్రామస్తులు సహకారంతో ఉత్సవాలు భక్తి భావాన్ని చాటుతూ ఆహ్లాదకరంగా ముగిశాయి. ఈ వేడుకలు కాలనీలో పండుగ వాతావరణాన్ని నింపాయి.

# ఘనంగా శ్రీశ్రీశ్రీ కనకదుర్గ అమ్మవారి ఊరేగింపు, నిమజ్జన కార్యక్రమం

**మొగల్తూరు అక్టోబర్ 24 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**

పశ్చిమగోదావరి జిల్లా మొగల్తూరు గ్రామం కాయగూరల మార్కెట్లో వేంచేసి ఉన్న శ్రీ కనకదుర్గమ్మ వారి ఆలయం నందు శ్రీదేవి శరన్నవరాత్రి మహోత్సవాలు అత్యంత వైభవంగా ముగిశాయి. ముగింపు సందర్భంగా ఉత్సవ కనకదుర్గ అమ్మవారి విగ్రహాన్ని ప్రత్యేక వాహనంలో ఉంచి శనివారం ఉత్సవ కమిటీ సభ్యులు ఘనంగా నిమజ్జన కార్యక్రమం జరిపారు. మొగల్తూరు గ్రామానికి చెందిన భక్తులు శ్రీ కనకదుర్గ అమ్మవారిని భక్తిశ్రద్ధలతో దర్శించుకుని నిమజ్జన కార్యక్రమంలో సాగనింపారు. ఈ కార్యక్రమంలో ఏర్పాటుచేసిన కుమారుల డ్యాన్సు భక్తులను గ్రామస్తులను పెద్ద ఎత్తున ఆకట్టుకున్నాయి.



# ప్రపంచ పోలియో వ్యతిరేక దినోత్సవం

**తూర్పుగోదావరి/ సీతానగరం/ అక్టోబర్ 24/ జనసముద్రం న్యూస్ :**




స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో శనివారం వైద్యాధికారులు డాక్టర్ ఎమ్. శైలజ రాణి, డాక్టర్ వి. భవాని ల ఆధ్వర్యంలో 'ప్రపంచ పోలియో వ్యతిరేక దినోత్సవం' అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ భవాని మాట్లాడుతూ పోలియో వ్యాక్సిన్ కనుగొన్న శాస్త్రవేత్త జోనాస్ సాల్క్ జన్మదినమైన అక్టోబర్ 24న ప్రతిఏటా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటామని తెలిపారు. పోలియో వల్ల పిల్లల్లో అంగవైకల్యం ఏర్పడుతుందని, పుట్టిన ప్రతి బిడ్డకూ తప్పనిసరిగా పోలియో చుక్కలు వేయించి వైకల్యం బారిన పడకుండా కాపాడుకోవాలని కోరారు. అనంతరం ఆరోగ్య కేంద్ర సిబ్బంది “నిండు జీవితానికి రెండు చుక్కలు” అనే నినాదాలతో ప్లకార్డులు పట్టుకుని నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఎం పి హెచ్ ఈ ఓ వై.యస్. రాయుడు, పీహెచ్ఎన్ కె. ఆదిలక్ష్మి, కె. సుధాకర్, ఎన్. అనురాధ, స్టాఫ్ నర్స్ పి.నాగమణి, హెల్త్ అసిస్టెంట్లు పి.నందీష్, వి. సూర్య చంద్ర రావు, ఫార్మసీ ఆఫీసర్ ఎ. నగేష్, ఎంనో ఎస్. మాధురి, ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గూడూరు అటవీ పరిధిలో 61 ఎర్రచందనం దుంగలు స్వాధీనం

### - 8 మంది స్మగ్లర్లు అరెస్టు, - ఒక ట్రాక్టర్, రెండు కార్లు సీజ్



**నెల్లూరు, అక్టోబర్ 24, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**

నెల్లూరు జిల్లా గూడూరు అటవీ పరిధిలో 61 ఎర్రచందనం దుంగలను టాస్క్ ఫోర్స్ పోలీసులు శనివారం స్వాధీనం చేసుకుని, 8మంది స్మగ్లర్లను అరెస్టు చేశారు. ఎర్రచందనం దుంగలు కలిగిన ట్రాక్టర్, రెండు కార్లు సీజ్ చేశారు. టాస్క్ ఫోర్స్ హెడ్ఎల్.సుబ్బారాయుడు కార్యాచరణ మేరకు టాస్క్ ఫోర్స్ ఎస్పీ శ్రీ పీ. శ్రీనివాస్ ఆధ్వర్యంలో డీఎస్పీ శ్రీ ఎండీ షరీఫ్ మార్గ నిర్దేశకత్వంలో ఆర్ ఐ కృపానంద, ఎఫ్ఆర్వో సుభాష్ శనివారం నెల్లూరు జిల్లా గూడూరు మండలం లోని అటవీప్రాంతానికి చేరుకున్నారు. అక్కడ కొండగుంట-మేకనూరు గ్రామా ల మార్గంలో వెళుతుండగా అక్కడ అలికిడి వినిపించింది. అటు వైపు వెళ్లి చూడగా కొంతమంది ఎర్రచందనం దుంగలు కలిగిన ట్రాక్టర్ తో కనిపించారు. సమీపంలో రెండు కార్లు ఉండటంతో, టాస్క్ ఫోర్స్ పోలీసులు వారిని చుట్టుముట్టారు. ట్రాక్టర్ లో 24, కింద 22 దుంగలు కలిపి 46 ఎర్రచందనం దుంగలను స్వాధీనం చేసుకున్నారు. కాగా విచారించడంతో మరో ప్రాంతంలో దాచి ఉంచిన మరో 15 ఎర్రచందనం దుంగలను కూడా స్వాధీనం చేసుకున్నారు. వీరి నుంచి రెండు కార్లు, ఒక ట్రాక్టర్ ను సీజ్ చేసి, అక్కడ ఉన్న 8మందిని అరెస్ట్ చేశారు. వారిని దుంగలు, వాహనాలు కలిపి తిరుపతి టాస్క్ ఫోర్స్ పోలీసు స్టేషన్ కు తరలించారు. పట్టుబడిన వారిని డీఎస్పీ వి.శ్రీనివాసులు రెడ్డి విచారించారు. సీఐ ఖాదర్ భాష కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

## 7వ వార్డు కౌన్సిలర్ అభ్యర్థి పేరుపోగు దావీదు ఇంటింటి ప్రచారం

**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, అక్టోబర్ 24;**



మాచర్ల పట్టణం లో జరగబోయే మున్సిపల్ ఎన్నికల్లో కౌన్సిలర్ అభ్యర్థిగా పోటీ చేసిన 7వ వార్డు కి చెందిన పేరు పోగు దావీదు ఎమ్మెల్యే జూలకంటి బ్రహ్మానందరెడ్డి, ఆదేశాల మేరకు, మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థి ఎనుముల సుష్మా కేశవరెడ్డి ఆదేశాల మేరకు శనివారం ఇంటింటికి వెళ్లి కూటమి ప్రభుత్వం అందించిన అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు వివరిస్తూ ప్రచారం చేయడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో దావీదు తోపాటు ఆలేటి వాసు మరియు పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 13వ వార్డు నందు జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం

### - తల్లి గెలుపు కోసం కూతురు ప్రచారం, - ప్రచారంలో దూసుకుపోతున్న సింధు రెడ్డి



**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, మాచర్ల, అక్టోబర్ 24;**

మాచర్ల మున్సిపాలిటీ ఎన్నికల ప్రచారం లో భాగంగా శనివారం 13వ వార్డు నందు జరిగిన ప్రచార కార్యక్రమంలో మాచర్ల నియోజకవర్గ టీడీపీ నాయకులు యెనుముల కేశవరెడ్డి కూతురు యెనుముల సింధు రెడ్డి ముందుకు దూసుకుపోతున్నారు. ఈ సందర్భంగా వారు ఇంటింటికీ తిరిగి అభివృద్ధి, సంక్షేమం గురించి ప్రజలకు వివరిస్తూ తమ అమూల్యమైన ఓటును సైకిల్ గుర్తు కి వేసి మున్సిపల్ అభ్యర్థి అయిన యెనుముల సుష్మా కేశవరెడ్డి ని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో యాగంటి మల్లిఖార్జునరావు, కొమెర దుర్గారావు, షేక్ జానీ భాష పలువురు టీడీపీ నాయకులు, కార్యకర్తలు, మహిళా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## 29వ వార్డు లో జరిగిన టీడీపీ ఇంటింటి ప్రచారం

**జనసముద్రంన్యూస్,మాచర్ల, పల్నాడు జిల్లా, అక్టోబర్ 24;**



మాచర్ల పట్టణంలోని 29వ వార్డు లో స్థానిక సంస్థల ఎన్నికలలో భాగంగా తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు మార్కెట్ యార్డ్ మాజీ చైర్మన్ యాగంటి మల్లిఖార్జునరావు పాల్గొని తెలుగుదేశం పార్టీ మాచర్ల మున్సిపల్ ఛైర్మన్ అభ్యర్థి యెనుముల. సుష్మా రెడ్డి కి, అలాగే 29వ వార్డు తెలుగుదేశం పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి దొడ్డా. అచ్చమ్మ కి ఓటు వేసి అఖండ మెజారిటీ తో గెలిపించ వలసిందిగా ప్రజలను కోరడం జరిగింది. ఈ ప్రచార కార్యక్రమంలో దొడ్డా చందు (చంద్రశేఖర్ రావు), పట్టణ తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు ప్రసాద్ రావు, టీడీపీ, జనసేన నాయకులు, బీజేపీ నాయకులు, వార్డు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనటం జరిగింది.

## కలువాయి స్థానిక ఎన్నికల్లో కూటమి విజయమే లక్ష్యం



**- టీడీపీ, ఎన్డీఏ కూటమి అభ్యర్థుల ఘనవిజయానికి సమష్టిగా కృషి చేయాలి..**

**- నాయకులు, కార్యకర్తలు కంకణబద్ధులై పనిచేయాలి: మంత్రి ఆనం రామనారాయణరెడ్డి.**

**నెల్లూరు, అక్టోబర్ 24, జన సముద్రం జిల్లా ప్రతినిధి.**

కలువాయి మండలంలో జరుగుతున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ, ఎన్డీఏ కూటమి బలపరిచిన అభ్యర్థుల ఘనవిజయమే లక్ష్యంగా ప్రతి నాయకుడు, కార్యకర్త సమష్టిగా కృషి చేయాలని రాష్ట్ర దేవాదాయ ధర్మాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డి విజ్ఞప్తి చేశారు.

శనివారంనెల్లూరులోని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి నివాసంలో కలువాయి మండలానికి చెందిన పలువురు ప్రముఖ నాయకులు, ముఖ్య నేతలు మంత్రిని మర్యాదపూర్వకంగా కలిశారు.

ఈ సందర్భంగా నాగిరెడ్డి రాజారెడ్డి, మజ్జిగ పెంచలరెడ్డి, రాపూరు దశరథరామిరెడ్డి, కొల్లపనేని లక్ష్మీనారాయణ, కొలమూరు వేణురెడ్డి, చిన్నప్పరెడ్డి, ఉయ్యాలపల్లి కాలేషా, ఎర్రబల్లి పరదేశి, గాలం కిష్టయ్య, సంకల ఎరుకలయ్య,,చింతలాత్మకూరు ప్రభావతి తదితర ప్రముఖులు స్థానిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ అభ్యర్థులకు తమ సంపూర్ణ మద్దతును ప్రకటించారు.

స్థానిక ఎన్నికల్లో కూటమి అభ్యర్థుల విజయానికి తమవంతు పూర్తి సహకారం అందిస్తామని నాయకులు ఈ సందర్భంగా తెలిపారు.

నెల్లూరు నివాసంలో జరిగిన ఈ కార్యక్రమంలో మంత్రి ఆనం రామనారాయణరెడ్డి మాట్లాడుతూ, స్థానిక సంస్థల ఎన్నికలను ప్రతి ఒక్కరూ ప్రతిష్ఠాత్మకంగా తీసుకోవాలని, నాయకులందరూ పరస్పర సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గ్రామస్థాయి నుంచి పార్టీ శ్రేణులన్నీ ఐక్యంగా ముందుకు సాగాలని, కూటమి అభ్యర్థుల విజయానికి అంకితభావంతో కృషి చేయాలని కోరారు.

## మండలంలో ఎంపిటిసి నామినేషన్ల పరిశీలన పూర్తి

**తూర్పుగోదావరి/ సీతానగరం/ అక్టోబర్ 24/ జనసముద్రం న్యూస్ :**



స్థానిక మండల ప్రజా పరిషత్ సీతానగరం కార్యాలయంలో శనివారం ఎంపిటిసి – 2026 ఎన్నికల నామినేషన్ల పరిశీలన కార్యక్రమం ప్రశాంతంగా ముగిసింది. రిటర్నింగ్ అధికారి సి.హెచ్. శిరీష, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు ఎంపిడిఓ ఎం. భారతి, ఎమ్మార్వో ఎ. శ్రీనివాస్ ల సమక్షంలో ఉదయం 8 గంటల నుండి ఈ పరిశీలన చేపట్టారు. మండలంలోని మొత్తం 20 ఎంపిటిసి స్థానాలకు లభించిన 94 నామినేషన్లను అధికారులు క్షుణ్ణంగా తనిఖీ చేశారు. ఇందులో నలుగురు అభ్యర్థులు డూప్లికేట్ నామినేషన్లు దాఖలు చేసినట్లు గుర్తించారు. పరిశీలన అనంతరం దాఖలైన నామినేషన్లన్నీ చెల్లుబాటు అయ్యాయని, వాటన్నింటినీ అంగీకరించినట్లు అధికారులు వెల్లడించారు.

## కూటమి అభ్యర్థులను గెలిపించండి అభివృద్ధికి చోటు ఇవ్వండి

**- అభివృద్ధి, సంక్షేమమే మన ఎజెండా**

**- డియస్సార్ స్కూల్ నెల్లూరు కే తలమానికం**

**- గెలుపే కాదు మెజారిటీ నే ముఖ్యం**

**- 54, 55 డివిజన్ల ఎన్నికల ప్రచారంలో డాక్టర్ సింధూర**

**నెల్లూరు, అక్టోబర్ 24, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**





మంత్రి నారాయణ సారథ్యంలో గతంలో ఎన్నడూ లేనివిధంగా నెల్లూరు నగరంలో అభివృద్ధి పరుగులు పెడుతోందని.. నిరుపేదలకు అన్ని రకాల సంక్షేమ పథకాలను అందుబాటులోకి తీసుకొచ్చిన ఘనత నారాయణగారిదేనని ఆయన కుమార్తె డాక్టర్ సింధూర పొంగూరు అన్నారు. శనివారం నగరంలోని స్థానిక 54, 55 డివిజన్ పరిధిలోని మూలపేట లో కార్పొరేటర్ అభ్యర్థులు అన్నంగి సమత గండవరపు విశాలాక్షిలతో కలిసి ఎన్నికల ప్రచారంలో డాక్టర్ సింధూర పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్థానిక నాయకులు, కార్యకర్తలు ప్రజలు ఆమెకు అడుగడుగునా పూల వర్షం కురిపిస్తూ బ్రహ్మరథం పట్టారు. అనంతరం రోడ్ షోలో పాల్గొని ప్రజలకు అభివాదం చేస్తూ కూటమి నేతలకు ఓట్లు వేయాలని అభ్యర్థించారు.

**ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ**

గతంలో ఎన్నడు చూడని విధంగా నెల్లూరు నగరం ఎంతగానో అభివృద్ధి చెందిందన్నారు. ఎక్కడికి వెళ్లినా విశాలంగా ఎండ్ టు ఎండ్ రోడ్లు, పరిశుభ్రమైన వాతావరణం కనిపిస్తుందన్నారు.

మూలాపేట ప్రాంతంలో పేద ప్రజలను దృష్టిలో పెట్టుకొని వారి పిల్లలకు నాణ్యమైన విద్యను అందించేందుకు డియస్సార్ ప్రభుత్వ పాఠశాలను కార్పొరేట్ స్థాయి హంగులతో అభివృద్ధి చేసిన ఘనత మంత్రి నారాయణ కే దక్కిందన్నారు.

ఎంతోమంది నిరుపేదలు తమ పిల్లలను ఉన్నతంగా తీర్చిదిద్దేందుకు మంచి అవకాశాన్ని కల్పించడం గొప్ప విషయం అన్నారు. అలాగే ఈ ప్రాంతాల్లో గతంలో రోడ్లు డ్రైనేజీ వ్యవస్థ ఎంతో దారుణంగా ఉండేదని కేవలం నారాయణ అధికారం చేపట్టిన రెండు ఏళ్ల 3 నెలల కాలంలో ఎక్కడ రాజీ పడకుండా ఎండ టు ఎండ్ రోడ్లు డ్రైనేజీ కాలువలను ఆధునికరించారని తెలిపారు.

ఈ ప్రాంతంలో యువతలో క్రీడా స్ఫూర్తిని రగిలించేందుకు ఫుట్బాల్ కోర్టు ఏర్పాటుకు మంత్రి నారాయణ శ్రీకారం చుట్టడం జరిగిందన్నారు. నవంబర్ 1న జరగనున్న మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో 54 55 డివిజన్ల అభ్యర్థులు గండవరపు విశాలాక్షి, అన్నంగి సమతలను, అలాగే మేయర్ అభ్యర్థి రూప్ కుమార్ యాదవ్ ను మంచి మెజారిటీతో గెలిపించాలని ఓటర్లను కోరారు.

ఈ కార్యక్రమంలో స్థానిక నేతలు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళల్లో రొమ్ము క్యాన్సర్‌పై అవగాహన పెంపొందించాలి

**- ముందస్తు పరీక్షలతో వ్యాధిని నిర్మూలించవచ్చు**

**- మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం బలంగా ఉంటుంది**

**- జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల**

**నెల్లూరు, అక్టోబర్ 24, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**







మహిళల్లో రొమ్ము క్యాన్సర్‌పై విస్తృత అవగాహన కల్పించడంతో పాటు, వ్యాధి లక్షణాలను ముందుగానే గుర్తించి సకాలంలో వైద్య పరీక్షలు చేయించుకునేలా చైతన్యం తీసుకురావాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్ల పిలుపునిచ్చారు. మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం బలంగా ఉంటుందని, మహిళల ఆరోగ్య పరిరక్షణకు ప్రతి ఒక్కరూప్రాధాన్యత ఇవ్వాలని ఆయన పేర్కొన్నారు. శనివారం నెల్లూరు నగరంలోని గాంధీ బొమ్మ వద్ద నుంచి రెడ్‌క్రాస్ కార్యాలయం వరకు ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో నిర్వహించిన రొమ్ము క్యాన్సర్ అవగాహన ర్యాలీని జిల్లా కలెక్టర్ జెండా ఊపి ప్రారంభించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రొమ్ము క్యాన్సర్‌ను ప్రారంభ దశలోనే గుర్తిస్తే చికిత్స ఫలితాలు మెరుగ్గా ఉండటంతో పాటు, వ్యాధి నుంచి కోలుకునే అవకాశాలు పెరుగుతాయని తెలిపారు.

మహిళలు తమ ఆరోగ్య సమస్యలను ఇతరులతో పంచుకోవడానికి సంకోచించకూడదని, రొమ్ములో గడ్డలు, అసాధారణ మార్పులు లేదా ఇతర అనుమానాస్పద లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే వైద్యులను సంప్రదించాలని సూచించారు. ముఖ్యంగా 40 ఏళ్లు పైబడిన మహిళలు వైద్యుల సూచనల మేరకు మమోగ్రఫీ వంటి స్క్రీనింగ్ పరీక్షలు చేయించుకోవడం ద్వారా వ్యాధిని ముందుగానే గుర్తించే అవకాశం ఉంటుందని వివరించారు.

ప్రస్తుతం వైద్య రంగంలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం, మెరుగైన చికిత్సా విధానాలు అందుబాటులో ఉన్నాయని కలెక్టర్ తెలిపారు. నెల్లూరు జిల్లాలోని క్యాన్సర్ ఆసుపత్రుల్లో కూడా ఉన్నత ప్రమాణాలతో వైద్య సేవలు అందుబాటులో ఉన్నాయని పేర్కొన్నారు. క్యాన్సర్‌పై భయంతో పరీక్షలకు దూరంగా ఉండకుండా, అవగాహనతో ముందుకు వచ్చి అవసరమైన వైద్య పరీక్షలు చేయించుకోవాలని మహిళలకు సూచించారు.

రొమ్ము క్యాన్సర్‌పై అవగాహనను కుటుంబ స్థాయి నుంచి సమాజ స్థాయి వరకు విస్తరించాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. మహిళల ఆరోగ్యంపై కుటుంబ సభ్యులు కూడా శ్రద్ధ చూపాలని, వ్యాధి లక్షణాలు ఉన్నవారిని వైద్య పరీక్షలకు ప్రోత్సహించాలని పేర్కొన్నారు.

ఈ దిశగా రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన ర్యాలీ ప్రజల్లో చైతన్యం పెంపొందించేందుకుదోహదపడుతుందనితెలిపారు

.

ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ ప్రజలకు అందిస్తున్న సేవలను కలెక్టర్ అభినందించారు. తలసేమియా బాధితులకు ఉచితంగా రక్తం అందించడం వంటి సేవా కార్యక్రమాల ద్వారా సంస్థ ఎంతోమందికి అండగా నిలుస్తోందని పేర్కొన్నారు. ప్రజలు కూడా రెడ్‌క్రాస్‌తో కలిసి సేవా కార్యక్రమాల్లో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు.

రొమ్ము క్యాన్సర్‌పై అపోహలను తొలగించి, ముందస్తు పరీక్షల ప్రాధాన్యతను ప్రతి మహిళకు తెలియజేయడం ద్వారా ఆరోగ్యవంతమైన సమాజ నిర్మాణానికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు.

ఈ కార్యక్రమంలో వైద్యులు, రెడ్ క్రాస్ సంస్థ సభ్యులు పాల్గొన్నారు.

## శబాష్ ఎమ్మెల్యే మీ నిర్ణయం. చాలా మంచిది

**- మంచి మనస్సు -మంచి మాటతో మంచి నిర్ణయం తీసుకొన్న ఎమ్మెల్యే పై నేదురుమల్లి ప్రశంసలు**

**- నామినేషన్ పక్రియ సజావుగా జరిగే విధంగా ఎమ్మెల్యే తీసుకొన్న నిర్ణయం పై నేదురుమల్లి అభినందనలు**

**- నామినేషన్లకు సహకరించండి.. ఘర్షణలకు తావివ్వొద్దనీ ఎమ్మెల్యే నిర్ణయం**

**- గూడూరు నియోజకవర్గం సజావుగా సాగిన నామినేషన్ పక్రియ**

**- ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ నిర్ణయం తో ఘర్షణలకు పులుస్టాప్**

**నెల్లూరు, అక్టోబర్ 24, జనసముద్రం జిల్లా ప్రతినిధి.**



స్థానిక సంస్థల ఎన్నికల్లో భాగంగా ఎంపీటీసీ, జడ్పీటీసీ నామిషన్ పక్రియ కార్యక్రమం అక్టోబర్ 21 తేది ప్రారంభం అయ్యింది. అయితే గూడూరు నియోజకవర్గం లోని 5 మండలాల్లో ఎంపిటిసి లు నామినేషన్ కేంద్రాలు వద్ద టీడీపీ, వైసీపీ మధ్య ఘర్షణలు చోటు చేసుకొన్నాయి. కొన్ని చోట్ల వైసీపీ అభ్యర్థులు నామిషన్ లు టీడీపీ నాయకులు అడ్డుకొన్నట్లు మీడియా, సోషల్ మీడియా లో న్యూస్ రావడం జరిగింది.

విషయం తెలుసుకొన్న ఎమ్మెల్యే డాక్టర్ పాశం సునీల్ కుమార్ అక్టోబర్ 22 వ తేదీ కోటలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసిఎంపీటీసీ అభ్యర్థులు స్వేచ్ఛగా నామినేషన్లు దాఖలు చేసేందుకు ఇటు టీడీపీ నాయకులు, అటు వైసిపి నాయకులు పరస్పరం సహకరించాలని ఆయన కోరారు.

తెలుగుదేశం పార్టీ క్రమశిక్షణకు ప్రాధాన్యమిచ్చే పార్టీ అని, దౌర్జన్యాలు, ఘర్షణలను ఎట్టి పరిస్థితుల్లోనూ సమర్థించదని స్పష్టం చేశారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్ఫూర్తికి అనుగుణంగా ప్రతి ఒక్కరూ వ్యవహరించాలని, ఇతరులు రెచ్చగొట్టినా సంయమనం కోల్పోకుండా బాధ్యతాయుతంగా మెలగాలని టీడీపీ శ్రేణులకు సూచించారు.ఎమ్మెల్యే పిలుపు అందుకొన్న టీడీపీ శ్రేణులు లు ఘర్షణలకు దూరం అయ్యారు. శుక్రవారం గూడూరు నియోజకవర్గం లోనీ అన్నీ మండల కేంద్రాల్లో అన్నీ పార్టీలకు చెందిన అభ్యర్థులు ప్రశాంతమైన వాతావరణంలో నామినేషన్ లు వేశారు.ఎక్కడ కూడ వివాదాలు జరగలేదు. పోలీసులు కూడ వారి విధులు వారు నిర్వహించారు.

మంచి మనస్సు -మంచి మాటతో మంచి నిర్ణయం తీసుకొన్న ఎమ్మెల్యే పై నేదురుమల్లి ప్రశంసలు.

గూడూరు నియోజకవర్గం లో నామిషన్ లు పక్రియ సజావుగా సాగడంతో తిరుపతి జిల్లా వైసీపీ అధ్యక్షులు, వేంకటగిరి వైసీపీ సమన్వయకర్త నేదురుమల్లి రాంకుమార్ రెడ్డి స్పందించి గూడూరు ఎమ్మెల్యే డాక్టర్ ఎమ్మెల్యే పై ప్రశంసలు జల్లు కురిపించారు.మంచి మనస్సు -మంచి మాటతో మంచి నిర్ణయం తీసుకొన్న ప్రజా ప్రతినిధి ఎమ్మెల్యే సునీల్ కుమార్ ను అభినందిస్తున్నట్లు నేదురుమల్లి చెప్పారు. ప్రతీ పక్ష నేత నేదురు మల్లి ఎమ్మెల్యే కు అభినందనలు చెప్పడం తో ఇప్పుడు తిరుపతి -నెల్లూరు జిల్లా లో హాట్ టాపిక్ గా మారింది.

## వైఎస్సార్‌సీపీ అనుబంధ విభాగాల కమిటీల నియామకం

**తూర్పుగోదావరి/ సీతానగరం/ అక్టోబర్ 24/ జనసముద్రం న్యూస్ :**


కలపటపు శరత్ బాబు


గోశాల పండురాజు


పేన్నాడ దుర్గా ప్రసాద్

స్థానిక మండలంలో వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన సోషల్ మీడియా, చేనేత, సాంస్కృతిక అనుబంధ విభాగాలకు నూతన కమిటీలను నియమించినట్లు రాజానగరం నియోజకవర్గ ఇన్‌చార్జి, మాజీ ఎమ్మెల్యే జక్కంపూడి రాజా తెలిపారు. సోషల్ మీడియా విభాగం అధ్యక్షుడిగా ఉండేశ్వరపురం గ్రామానికి చెందిన గోశాల పండురాజు ఎంపిక కాగా, ఉపాధ్యక్షులుగా పెదపాటి నాగశంకర్ వర్మ, పెదపాటి సూర్యప్రకాశరావులను నియమించారు. చేనేత విభాగం అధ్యక్షుడిగా రఘుదేవపురం గ్రామానికి చెందిన పెన్నాడ దుర్గాప్రసాద్ ఎంపిక కాగా, ఉపాధ్యక్షులుగా గుత్తి రామకృష్ణ, నక్కిన కోటేశ్వరరావు లను నియమించారు. సాంస్కృతిక విభాగం అధ్యక్షుడిగా పురుషోత్తపట్నం గ్రామానికి చెందిన కలపటపు శరత్‌బాబు ఎంపిక కాగా, ఉపాధ్యక్షులుగా కూచిపూడి వెంకట్రావు, కోడూరి సీతారాం భార్గవ్‌లను నియమించారు. వీరితో పాటు ఆయా విభాగాలకు ప్రధాన కార్యదర్శులు, కార్యదర్శులు, సహాయ కార్యదర్శులు మరియు కార్యవర్గ సభ్యులను కూడా నియమించినట్లు జక్కంపూడి రాజా ఓ ప్రకటనలో తెలిపారు.

## మస్తాన్ బి భౌతిక కాయానికి నివాళులు అర్పించిన చదలవాడ





**జనసముద్రంన్యూస్, పల్నాడు జిల్లా, నర్సరావుపేట, అక్టోబర్ 24;**
నర్సరావుపేట - భారంపేట పెట్టెల బజారు నందు షేక్ చిన్న సైదా సతీమణి షేక్ మస్తాన్ భీ అకాల మరణానికి చింతిస్తూ నరసరావుపేట శాసనసభ్యులు డాక్టర్ చదలవాడ అరవింద బాబు ఆమె భౌతికకాయాన్ని సందర్శించి, నివాళు లర్పించారు.

## తలారి రంగయ్యను కలిసిన వైసీపీ చైర్మన్ అభ్యర్థి మౌనిక



**కళ్యాణదుర్గం, అక్టోబర్ 24 (జనసముద్రం న్యూస్):**
కళ్యాణదుర్గం మున్సిపాలిటీ వైసీపీ చైర్మన్ అభ్యర్థి దొడగట్ట బోయ మౌనిక, దొడగట్ట మురళి శనివారం స్థానిక పార్టీ కార్యాలయంలో మాజీ ఎంపీ, వైసీపీ నియోజకవర్గ సమన్వయకర్త తలారి రంగయ్యను మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వైసీపీ రాష్ట్ర సంయుక్త కార్యదర్శి దొడగట్ట నారాయణ ఆశీస్సులు తీసుకున్నారు. మున్సిపల్ ఎన్నికల్లో పార్టీ అభ్యర్థుల విజయానికి సీనియర్ నాయకుల సహకారం అందించాలని మౌనిక కోరారు.
మున్సిపాలిటీపై వైసీపీ జెండా ఎగురవేయడమే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని సమావేశంలో చర్చించారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# స్థానిక సంబరాలకు సిద్ధమైన కొందరు ఆశావహులకు రిజర్వేషన్ ఎదురు దెబ్బ..!

**- ఎన్నికల బరిలో దిగేందుకు సిద్ధమైన ఆశావహుల ఆశలపై నీళ్లు**
**- జిల్లా వ్యాప్తంగా మారిన రాజకీయ సమీకరణాలు!**

**భీమవరం అక్టోబర్ 24 జనసముద్రం పశ్చిమగోదావరి జిల్లా ప్రతినిధి**




స్థానిక సంస్థల ఎన్నికల సందడి మొదలవుతున్న వేళ పశ్చిమగోదావరి జిల్లాలోని సుమారు అన్ని మండలాల్లో రాజకీయ వాతావరణం ఆసక్తికరంగా మారుతోంది. ఎన్నికల్లో పోటీ చేసి తమ అదృష్టాన్ని పరీక్షించుకోవాలని, ప్రజాప్రతినిధులుగా ప్రజలకు సేవ చేయాలని భావించిన కొందరు ఆశావహులకు రిజర్వేషన్ ప్రక్రియ ఊహించని ఎదురుదెబ్బగా మారినట్లు చర్చ సాగుతోంది. ఎన్నికల బరిలో నిలవడానికి ముందస్తు ప్రణాళికలు సిద్ధం చేసుకుంటూ, అనుచరులతో సమావేశాలు నిర్వహిస్తూ, తమకు అనుకూలమైన పరిస్థితుల కోసం ఎదురుచూసిన కొందరి ఆశలపై రిజర్వేషన్లు నీళ్లు చల్లే పరిస్థితి ఏర్పడిందనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.
ముందస్తు అంచనాలతో ఆశావహుల హడావుడి! పశ్చిమగోదావరి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి రాజకీయ చర్చలు జోరందుకుంటున్నాయి.

**గ్రామస్థాయిలో ప్రజలతో సత్సంబంధాలు**

కొనసాగిస్తూ, పార్టీ నాయకుల మద్దతు కూడగట్టుకునేందుకు కొందరు ఆశావహులు ప్రయత్నాలు చేస్తున్నట్లు తెలుస్తోంది. తమకు పోటీ చేసే అవకాశం వస్తుందనే ఆశతో ఎన్నికల ప్రచారానికి అవసరమైన ఏర్పాట్లపై కూడా దృష్టి సారించిన వారు ఉన్నారు. ఎన్నికల ప్రకటన వెలువడకముందే తమ అనుచర వర్గాల్లో ఉత్సాహాన్ని నింపుతూ, రాజకీయంగా తమ స్థానాన్ని బలోపేతం చేసుకోవాలని కొందరు భావిస్తున్నారు. అయితే, రిజర్వేషన్ అంశం తెరపైకి రావడంతో వారి అంచనాల్లో మార్పులు చోటుచేసుకుంటున్నాయి తాము ఆశించిన స్థానం అనుకూలమైన రిజర్వేషన్‌లోకి రాకపోతే పోటీ చేసే అవకాశం కోల్పోవాల్సి వస్తుందనే ఆందోళన కొందరిలో వ్యక్తమవుతున్నట్లు రాజకీయ వర్గాల్లో చర్చ జరుగుతోంది.

**రిజర్వేషన్ లెక్కలతో మారుతున్న సమీకరణాలు!**

స్థానిక సంస్థల ఎన్నికల్లో రిజర్వేషన్లు అభ్యర్థుల ఎంపికలో కీలక పాత్ర పోషిస్తాయి. రిజర్వేషన్ ఖరారు ఆధారంగా పోటీకి అర్హులైన అభ్యర్థులు మారే అవకాశం ఉండటంతో రాజకీయ పార్టీల నాయకులు సైతం తమ వ్యూహాలను మార్చుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడవచ్చు. ఇంతకాలం పోటీకి సిద్ధమైన కొందరికి అనుకూలంగా ఉన్న పరిస్థితులు మారితే, కొత్త అభ్యర్థులకు అవకాశం కల్పించాల్సిన అవసరం రావచ్చు. దీంతో ఇప్పటివరకు తమకే అవకాశం దక్కుతుందని భావించిన ఆశావహులు తాజా పరిణామాలపై దృష్టి సారిస్తున్నారు. అధికారిక రిజర్వేషన్ వివరాలు తమకు అనుకూలంగా ఉంటాయా? లేదా తమ రాజకీయ ఆశలకు అడ్డంకిగా మారతాయా? అన్న ఉత్కంఠ వారిలో నెలకొన్నట్లు తెలుస్తోంది.

**కొందరిలో నిరాశ.. మరికొందరిలో కొత్త ఆశలు!**

రిజర్వేషన్ మార్పులతో కొందరు ఆశావహులకు నిరాశ ఎదురయ్యే పరిస్థితి ఉంటే, అదే సమయంలో పోటీకి అర్హత కలిగిన ఇతరులకు అవకాశం దక్కవచ్చనే అంచనాలు వినిపిస్తున్నాయి. దీంతో గ్రామస్థాయిలో రాజకీయ సమీకరణాలు ఆసక్తికరంగా మారుతున్నాయి. పార్టీ టికెట్ కోసం ప్రయత్నిస్తున్న నాయకులు తమకు అనుకూలమైన పరిస్థితులను అంచనా వేసుకుంటుండగా, ఇంతకాలం పోటీపై పెద్దగా దృష్టి పెట్టని కొందరు సైతం ఇప్పుడు అవకాశాలను పరిశీలించే పరిస్థితి ఏర్పడవచ్చని చర్చ సాగుతోంది. ఒక స్థానానికి పలువురు ఆశావహులు ఉండటం, రిజర్వేషన్ నిబంధనల కారణంగా అభ్యర్థుల ఎంపికలో మార్పులు చోటుచేసుకునే అవకాశం ఉండటంతో పార్టీ నాయకత్వ నిర్ణయాలు ప్రాధాన్యం సంతరించుకోనున్నాయి. ఎవరికి అవకాశం కల్పించాలి? ఎవరికి మద్దతు ఇవ్వాలి? గ్రామస్థాయిలో గెలుపు అవకాశాలు ఎవరికి ఎక్కువగా ఉన్నాయి? అనే అంశాలు రాజకీయ పార్టీలకు కీలకంగా మారనున్నాయి.

**అనుచరుల అంచనాలు.. నాయకుల వ్యూహాలు!**

ఎన్నికల్లో పోటీ చేయాలనే ఆశతో ముందుకు సాగుతున్న నాయకులకు అనుచరుల మద్దతు కూడా ముఖ్యమైన అంశం. ఒకవేళ రిజర్వేషన్ అనుకూలంగా లేకపోతే తమ రాజకీయ భవిష్యత్తుపై ఎలాంటి నిర్ణయం తీసుకోవాలనే దానిపై ఆశావహులు పునరాలోచన చేయాల్సి రావచ్చు. మరికొందరు తమకు అనుకూలమైన అభ్యర్థులకు మద్దతు ఇచ్చే దిశగా అడుగులు వేయవచ్చనే అభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి. ఇదిలా ఉండగా, పార్టీ నాయకులు మాత్రం స్థానిక పరిస్థితులు, అభ్యర్థుల అర్హతలు, ప్రజల్లో ఉన్న ఆదరణ వంటి అంశాలను పరిగణనలోకి తీసుకుని ముందుకు సాగాల్సి ఉంటుంది. రిజర్వేషన్ ప్రక్రియ కారణంగా అభ్యర్థుల ఎంపికలో మార్పులు చోటుచేసుకుంటే ఆయా పార్టీల రాజకీయ వ్యూహాలపై కూడా ప్రభావం పడే అవకాశం ఉంది.

**ఎన్నికల వేళ ఉత్కంఠ!**

పశ్చిమగోదావరి జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలపై ఆసక్తి పెరుగుతున్న నేపథ్యంలో రిజర్వేషన్ అంశం ఇప్పుడు ప్రధాన చర్చనీయాంశంగా మారుతోంది. పోటీకి సిద్ధమైన కొందరు ఆశావహులకు ఇది ఎదురుదెబ్బగా పరిణమిస్తుందనే చర్చ సాగుతుండగా, మరికొందరికి రాజకీయంగా కొత్త అవకాశాలు తెచ్చిపెట్టవచ్చనే అంచనాలు వినిపిస్తున్నాయి. అయితే, రిజర్వేషన్లకు సంబంధించిన అధికారిక వివరాలు, ఎన్నికల నిబంధనల ప్రకారం అర్హతలు ఖరారైన తర్వాతే అభ్యర్థుల విషయంలో స్పష్టత రానుంది. అప్పటివరకు మొగల్తూరు మండలంలో ఆశావహుల అంచనాలు, రాజకీయ పార్టీల వ్యూహాలు, గ్రామస్థాయి చర్చలు కొనసాగనున్నాయి.

# 67, 68 డివిజన్లలో కూటమి ప్రచార ప్రభంజనం

**- రమాదేవి రోడ్‌షోలకు జన స్పందన. - కదం తొక్కిన కూటమి శ్రేణులు,- అభివృద్ధి అజెండాతో ఇంటింటికీ ప్రచారం.,- గెలుపుపై కూటమి ధీమా.**





**నెల్లూరు:అక్టోబర్ 24, జన సముద్రం జిల్లా ప్రతినిధి ధి.**
నెల్లూరు నగరపాలక సంస్థ ఎన్నికల ప్రచారంలో కూటమి తన జోరును మరింత పెంచింది. నగరంలోని 67, 68వ డివిజన్లలో మంత్రి పొంగూరు నారాయణ సతీమణి పొంగూరు రమాదేవి నిర్వహించిన రోడ్‌షోలు, ఇంటింటి ప్రచారం ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ప్రచారానికి లభించిన స్పందనతో కూటమి శ్రేణుల్లో కొత్త ఉత్సాహం కనిపించింది. కార్పొరేటర్ అభ్యర్థులు నిమ్మల ప్రసన్నకుమారి, కట్టుమూరి శైలజతో పాటు మేయర్ అభ్యర్థి రూప్‌కుమార్ యాదవ్‌కు మద్దతుగా టీడీపీ అభిమానులు, కూటమి కార్యకర్తలు పెద్ద ఎత్తున కదం తొక్కారు.రోడ్‌షోల వెంట కార్యకర్తలు, అభిమానులు ఉత్సాహంగా సాగుతుండగా, ఇంటింటి ప్రచారంలో రమాదేవి స్థానికులను ఆత్మీయంగా పలకరిస్తూ ముందుకు సాగారు. ప్రభుత్వ అభివృద్ధి కార్యక్రమాలు, సంక్షేమ పథకాలను వివరిస్తూ ఓటర్లతో నేరుగా మమేకమయ్యారు. ప్రచారంలో ప్రజలతో సాగించిన సంభాషణలు, స్థానికుల స్పందన కూటమి అభ్యర్థులకు మద్దతు కూడగట్టే ప్రయత్నాలకు ఊతమిచ్చాయి. డివిజన్లలో ప్రచార సందడి పెరగడంతో ఎన్నికల వాతావరణం వేడెక్కింది.

**అభివృద్ధి పనులే ప్రచారాస్త్రాలు**

నెల్లూరు నగరాభివృద్ధికి గత రెండున్నరేళ్లలో ప్రభుత్వం రూ.5,748 కోట్లు కేటాయించిందని రమాదేవి వివరించారు. సింహపురిని హరితవనంగా తీర్చిదిద్దే లక్ష్యంతో పనులు వేగవంతమయ్యాయని, అండర్‌గ్రౌండ్ డ్రైనేజీ, నగర సుందరీకరణ, పాఠశాలల అభివృద్ధి పనులను యుద్ధప్రాతిపదికన చేపడుతున్నామని తెలిపారు.
ప్రతి ఇంటికీ మంచినీటి కుళాయి అందించాలన్న లక్ష్యం దిశగా ప్రభుత్వం ముందుకు సాగుతోందని, పార్కుల ఆధునీకరణతో నగరంలో ఆహ్లాదకర వాతావరణం ఏర్పడుతోందని పేర్కొన్నారు. పేదల ఇళ్ల స్థలాల సమస్యలను దశలవారీగా పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు వివరించారు. మంత్రి నారాయణ ఆధ్వర్యంలో జరుగుతున్న అభివృద్ధి పనులు ప్రజలకు కనిపిస్తున్నాయని, నగరాన్ని మరింత ప్రగతిపథంలో నడిపించేందుకు కూటమి అభ్యర్థులకు మద్దతు ఇవ్వాలని కోరారు.

**లక్షకు పైగా మెజారిటీపై కూటమి ధీమా**

నగరంలో చేపడుతున్న అభివృద్ధి పనులు, సంక్షేమ కార్యక్రమాలే తమకు ప్రధాన బలమని కూటమి నేతలు పేర్కొంటున్నారు. ప్రచారానికి లభిస్తున్న స్పందన నేపథ్యంలో మేయర్ అభ్యర్థి రూప్‌కుమార్ యాదవ్ లక్షకు పైగా మెజారిటీతో విజయం సాధిస్తారని కూటమి శ్రేణులు ధీమా వ్యక్తం చేస్తున్నాయి. ప్రత్యర్థులకు డిపాజిట్లు గల్లంతు చేసి నగరంలో తమ ఆధిక్యాన్ని చాటుకుంటామని చెబుతున్నాయి.

# జడ్పీటీసీ, ఎంపీటీసీ అభ్యర్థుల గెలుపే లక్ష్యం.

**- అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా ఎన్నికల కార్యాచరణ.**
**- పార్టీ శ్రేణులు సమష్టిగా కృషి చేయాలి.**
**- నాయకులు, కార్యకర్తలకు దేవినేని ధర్మతేజ దిశానిర్దేశం**

**కుందుర్పి, అక్టోబర్ 24 (జనసముద్రం న్యూస్):**
రానున్న జడ్పీటీసీ, ఎంపీటీసీ ఎన్నికల్లో టీడీపీ బలపరిచిన అభ్యర్థుల గెలుపే లక్ష్యంగా నాయకులు, కార్యకర్తలు సమష్టిగా కృషి చేయాలని నియోజకవర్గ టీడీపీ నాయకుడు దేవినేని ధర్మతేజ పిలుపునిచ్చారు. శనివారం కుందుర్పి మండలంలోని అపిలేపల్లి గ్రామంలో మండల మాజీ కన్వీనర్ కేపీ రామాంజనేయులు నివాసం వద్ద టీడీపీ నాయకులు, కార్యకర్తలతో ఎన్నికల సమాలోచన సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహాలు, మండలంలోని రాజకీయ పరిస్థితులు, గ్రామాలవారీగా పార్టీ బలాబలాలు, అభ్యర్థుల విజయానికి చేపట్టాల్సిన కార్యాచరణపై విస్తృతంగా చర్చించారు. కళ్యాణదుర్గం ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు సూచనల మేరకు





మండలంలోని ప్రతి గ్రామంలో టీడీపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించేందుకు నాయకులు, కార్యకర్తలు ఐకమత్యంతో పనిచేయాలని దేవినేని ధర్మతేజ సూచించారు. గ్రామస్థాయి నుంచి పార్టీని మరింత బలోపేతం చేస్తూ ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. నాయకుల మధ్య సమన్వయం, కార్యకర్తల సమష్టి కృషితోనే ఆశించిన ఫలితాలు సాధించగలమని పేర్కొన్నారు.
ప్రతి గ్రామంలో పార్టీ శ్రేణులను సమాయత్తం చేసి అభ్యర్థుల విజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఎన్నికలను ప్రతిష్ఠాత్మకంగా తీసుకుని ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ కో-ఆప్షన్ సభ్యులు తాహిర్ భాష, బి.ఓ. బయ్యు, మల్లికార్జున, అపిలేపల్లి గ్రామ కన్వీనర్ టి. ఈరన్న, మాజీ సర్పంచ్ బోయ ఓబులేష్, స్టోర్ డీలర్ విరుపాక్షి గౌడ్, యోగానంద, భవానీశ్, శివయ్య, బసవరాజ్ గౌడ్, బుజ్జప్ప, వీరాంజనేయులు, ఫీల్డ్ అసిస్టెంట్ ఎం.ఎస్. హనుమంతరాయుడు, బోయ లోకేష్, మాజీ ఎంపీటీసీ భీమప్ప తదితర టీడీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆపదలో ఆదుకునే అంజనీపుత్రుడు

**- ఆంజనేయుని సన్నిధిలో వెల్లివిరిసిన ఆధ్యాత్మిక శోభ.**
**- హనుమన్నామ స్మరణతో మార్మోగిన ఆలయ ప్రాంగణాలు.**
**- భక్తిశ్రద్ధలతో స్వామివారికి విశేష పూజలు.**
**- స్వామివారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్న భక్తులు.**



**కుందుర్పి, అక్టోబర్ 24 (జనసముద్రం న్యూస్):**
ఆపదలో ఆదుకునే ఆపద్బాంధవుడిగా, భక్తుల కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా విరాజిల్లుతున్న అంజనీపుత్రుడి సన్నిధిలో శనివారం ఆధ్యాత్మిక శోభ వెల్లివిరిసింది. మండల కేంద్రమైన కుందుర్పితో పాటు పరిసర గ్రామాల్లోని ఆంజనేయస్వామి ఆలయాలు భక్తుల సందడితో కళకళలాడాయి. శనివారం పురస్కరించుకుని స్వామివారికి భక్తిశ్రద్ధలతో విశేష పూజలు నిర్వహించారు. పూలమాలలు, తమలపాకులతో స్వామివారిని సర్వాంగ సుందరంగా అలంకరించి భక్తులకు దర్శన భాగ్యం కల్పించారు.
మండలంలోని ప్రసిద్ధ కోట అంజన్నస్వామి, వడ్రపల్లి ఆంజనేయస్వామి, అలుకూరు ఆంజనేయస్వామి, గుడిబండప్ప ఆంజనేయస్వామి ఆలయాల్లో ప్రతి శనివారం నిర్వహించే ప్రత్యేక పూజలు భక్తుల ఆధ్యాత్మిక విశ్వాసానికి ప్రతీకగా నిలుస్తున్నాయి. తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు చేరుకుని స్వామివారిని దర్శించుకున్నారు.
కొబ్బరికాయలు సమర్పించి, దీపారాధనలు నిర్వహించి తమ మొక్కులు చెల్లించుకున్నారు.
హనుమన్నామ స్మరణతో మార్మోగిన ఆలయాలు
జై శ్రీరామ్.. జై హనుమాన్ అంటూ భక్తులు చేసిన నామస్మరణతో ఆలయ ప్రాంగణాలు మార్మోగాయి. చిన్నాపెద్దా తేడా లేకుండా భక్తులు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. తమ కుటుంబాలకు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు, సుఖసంతోషాలు ప్రసాదించాలని స్వామివారిని వేడుకున్నారు. భక్తుల రాకతో ఆలయ పరిసరాల్లో పండుగ వాతావరణం నెలకొంది.
భక్తుల పాలిట కొంగుబంగారం అంజన్న
కలియుగంలో ఆపదలను తొలగించి, కష్టాల నుంచి గట్టెక్కించే దైవంగా ఆంజనేయస్వామిని భక్తులు ఆరాధిస్తుంటారు. నమ్మిన భక్తులకు అండగా నిలిచి, కోరిన కోర్కెలు తీర్చే ఆపద్బాంధవుడిగా అంజన్నకు ప్రత్యేక స్థానం ఉందని భక్తులు విశ్వసిస్తున్నారు. ముఖ్యంగా శనివారం స్వామివారిని దర్శించుకుని పూజలు నిర్వహిస్తే శని దోషాలు తొలగి, సకల శుభాలు కలుగుతాయని భక్తుల ప్రగాఢ విశ్వాసం.
ప్రత్యేక పూజలతో ఆధ్యాత్మిక శోభ
శనివారం సందర్భంగా ఆలయాల్లో నిర్వహించిన విశేష పూజలు, దీపారాధనలు భక్తులను ఆధ్యాత్మిక అనుభూతికి గురిచేశాయి. స్వామివారి అలంకరణలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. భక్తుల హనుమన్నామ స్మరణ, పూజా కార్యక్రమాలతో ఆలయ ప్రాంగణాలు భక్తిపారవశ్యంలో మునిగిపోయాయి. మొత్తంగా కుందుర్పి మండలంలోని ఆంజనేయస్వామి ఆలయాలు శనివారం ఆధ్యాత్మిక శోభతో కళకళలాడాయి.

# ప్రేక్షకులను ఆలోచింపజేస్తున్న నాటికలు



**జనసముద్రం న్యూస్, మద్దిలపాలెం,విశాఖపట్నం,అక్టోబర్25,**
స్థానిక కళాభారతి ఆడిటోరియం లో రసజ్ఞ సాంస్కృతిక సేవా సంస్థ వారి ఆధ్వర్యంలో జాతీయ బహు భాషా నాటికవు త్సవాలు సందర్భముగా రెండో రోజు రెండు నాటికలు ప్రదర్శించబడ్డాయి, నిషుంబితా స్కూల్ ఆఫ్ డ్రామా హైదరాబాద్ వారిచే డాక్టర్ రామ్ హోలగుండి రచన దర్శకత్వంలో ,శిఖండి, అను తెలుగు నాటిక ప్రదర్శించబడింది,, వెయిటింగ్ ఫర్ గోడోట్ అను మలయాళీ నాటిక స్టేజ్ ఇండియా పెర్ఫార్మింగ్ సెంటర్,,కేరళ వారిచే ప్రదర్శించడం జరిగింది,, ఈ నాటికకు రచనా సామ్యూల్ బేకేట్,దర్శకత్వం డాక్టర్ రాజా వారియర్,,నాటికలను తిలకించడానికి కళారాధకులు, కళాపోషకులు,కళాకారులు,పెద్ద సంఖ్యలో హాజరవుతున్నారు అని ఆర్గనైజర్ వేమాలి త్రినాథ్ చెప్పారు,, రెండో రోజు నాటిక ప్రదర్శనకు ముఖ్య అతిథులుగా విశాఖ పట్నం మాజీ డిప్యూటీ మేయర్ దాడి సత్యనారాయణ,,బీజేపీ జాతీయ నాయకులు చెరువు రామ కోటయ్య,ప్రముఖ నటులు మీగడ రామలింగస్వామి హాజరయ్యారు,,